KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక
## రాయలసీమ
చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు
సోమవారం 1 జూన్ 2026 | పేజీలు 16



# ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా బి ఎల్ ఏ లు ప్రత్యేక చొరవ చూపాలి...
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(SIR 2026)పై వైఎస్ఆర్ సీపీ రాయచోటి నియోజక వర్గ బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఏ) శిక్షణ సమావేశంలో దిశ, నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో మనసులో మాట :** ఓటర్ల నమోదు పక్రియలో బి ఎల్ ఏ లు కీలకమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్స్ (BLA) సమావేశం శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం రాయచోటి పట్టణంలోని సుధ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - SIR 2026 ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించాల్సిన మార్గదర్శకాలు మరియు బూత్ స్థాయి బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల ప్రత్యేక సవరణ పక్రియ (సర్) లో బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) ల పాత్ర కీలకమైనదన్నారు.పార్టీ అధినేత వైఎస్ జగన్ గారు రాయచోటి నియోజక వర్గంలో 292 మందిని తన సొంత మనుషుల్లా గుర్తించి ఏజెంట్లుగా నియమించారని, వీరందరూ జగనన్న సైనికుల్లా ఓటరు నమోదు పక్రియలో పనిచేయాలన్నారు.అర్హులు ఓట్ల జాబితాలో ఉండేలా నిబద్ధతతో పని చేయాలన్నారు.ప్రతి బూత్ లోని ఓట్లర్ల జాబితాను బి ఎల్ ఏ లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ల చేర్పులు,మార్పులలో అభ్యంతరాలు ఉంటే తక్షణమే నిబంధనల ప్రకారం సంబంధిత బూత్ లెవల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అర్హుల ఓటు తొలగింపు జరగకుండా,అనర్హుల పేర్లు చేర్పులు జరగకుండా చూడాలన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యతలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమీషన్ విడుదల చేసిన ఫారం6, 7 తో పాటు ఇతర అంశాలను ,జాబితాలో ఇతర అంశాలను ,జాబితాలో దొంగ ఓటర్లను ఎలా గుర్తించాలి, అర్హత ఉన్నప్పటికీ ఓటర్లను ఉద్దేశ్య పూర్వకంగా ఎలా తొలగిస్తారు అనే విషయాలను స్క్రీన్ పై వివరించారు.ప్రతి ఓటు ఎంతో విలువైనది..ఒక్క గ్రామంలో ఒక్క ఓటు.. మండలం, నియోజక వర్గ స్థాయికి చేరేసరికి వేలల్లో మార్పు చూపుతుందని,

..మిగతా 2లో



## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

- కంచర్ల మీడియా గ్రూప్ ఎండీ అచ్యుతరావు

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 31 :** ప్రభుత్వానికి, సమాజానికి జర్నలిస్టులే వారధులని, అటువంటి వారి సంక్షేమమే లక్ష్యంగా కంచర్ల మీడియా గ్రూప్ ను ఏర్పాటు చేయడమైనదని మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు. విజయనగరంలోని ఒక ప్రైవేటు హోటల్ ఆదివారం కంచర్ల మీడియా గ్రూప్ కు చెందిన 'మనసులో మాట' దినపత్రిక ఉత్తరాంధ్ర విలేకరుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అచ్చుతరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విలేకరుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి కళ్లు, చెవులు వాళ్లేనని, అటువంటి వ్యక్తులు క్రమశిక్షణ, నిబద్దతతో వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. సమాజ బాగు కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనునిత్యం పరితపిస్తున్న విలేకరుల వ్యక్తిగత జీవితాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో వారికి కొంత చేదోడుగా ఉండేందుకు తన వంతుగా ఏదో చేయాలనే తపనతో ఈ రంగంలో అడుగుపెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే కంచర్ల టీవి, మనసులో మాట దినపత్రిక రూపకల్పన జరిగిందన్నారు. విలేకరులందరూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పనిచేస్తూ సమాజాభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అటువంటి విలేకరుల సంక్షేమానికి తానెప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర బ్యూరో చీఫ్ జోగి నాయుడు మాట్లాడుతూ విలేకరులు సమాజ శ్రేయస్సుతో పాటు, సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. మనసులో మాట విజయనగరం జిల్లా ప్రతినిధి టి.వి. రమణమూర్తి మాట్లాడుతూ తాము చేస్తున్న సంస్థ అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేయడం ద్వారా తమ అభివృద్ధికి రాచబాట వేసుకోవచ్చని తెలిపారు. సమావేశం చివరిలో విలేకరులకు ఎమ్డీ అచ్చుతరావు సత్కరించారు. విలేకరుల సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్డీ అచ్చుతరావును విలేకరుల బృందం సముచిత రీతిన సన్మానించింది. ఈ సమావేశంలో విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రతినిధులు, విలేకరులు పాల్గొన్నారు.





## తిరుమల కొండపై ఇక కొత్త నిర్మాణాలు నిషేధం

2



## "కూటమిపాలనలో రైతులపై అరాచకం కాకాణి"

3

# తిరుమల కొండపై ఇక కొత్త నిర్మాణాలు నిషేధం

- అలిపిరిలో 25 వేల మంది భక్తులకు 500 కోట్లతో భారీ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ వసతి సముదాయాలు
- క్యూ కాంప్లెక్స్, పరిపాలన భవనం లాంటి నిర్మాణాలకు బ్రేక్
- ఏఐ సహకారంతో భక్తులకు వీలైనంత త్వరగా శ్రీవారి దర్శనం
- ఎలక్ట్రికల్ బస్సుల ద్వారా భక్తులను తిరుమలకు తరలింపు

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 31**

తిరుమల కొండపై తరతరాల నుండి ఏర్పడిన సహజమైన చల్లటి వాతావరణం కనుమరుగవుతోంది. దీన్ని మళ్లీ 30 ఏళ్ల ముందు ఉన్నటువంటి వాతావరణానికి సమానంగా తీసుకురావాలి. సౌకర్యాల పేరుతో భారీ కట్టడాలు తిరుమలపై విపరీతంగా పెరిగాయి. ఈ కారణంగా సహజత్వం దెబ్బతింటోంది. నేను స్పష్టంగా చెబుతున్నా.. ఇకపై తిరుమలలో ఒక్క ఇటుక కూడా పెట్టకూడదు.. అంటే ఎటువంటి కట్టడాలు నూతన నిర్మాణాలు కొండపై చేపట్టవద్దు.. శ్రీవారి దర్శనానికి భక్తులు రోజుల తరబడి వేచి ఉండే విధానానికి స్వస్తి పలకాలి... ఏఐ విధానంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా... క్యూ కాంప్లెక్స్ ల అవసరం లేకుండా... అందరికీ భగవంతుడి దర్శనం ప్రశాంతంగా లభించాలి.. ఇందుకోసం భవిష్యత్తు ప్రణాళిక స్పష్టంగా ఉండాలి.. కొండపై వాతావరణం వాయు కాలుష్యం లేకుండా పూర్తిగా పొల్యూషన్ ఫ్రీ ఉండేలా బ్యాటరీ ఎలక్ట్రికల్ వాహనాల ప్రయాణాన్ని తీసుకొని రావాలి.. కొండపై భక్తులకు కావలసిన సదుపాయాలన్నింటిని తిరుపతిలోనే ఏర్పాటు చేయాలి కేవలం స్వామివారి దర్శనానికి మాత్రమే తిరుమలకు భక్తులు చేరుకునేలా ప్రణాళిక రూపొందించండి.. ఈ స్పష్టమైన ఆదేశాలు ఎవరివో కాదు.. తిరుమల తిరుపతి పై సంపూర్ణమైన అవగాహన కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఉన్నతాధికారులతో చెప్పిన మౌఖిక ఆదేశాలు. తాజాగా ముఖ్యమంత్రి చేసిన ఈ ఆదేశాలతో టిటిడి యంత్రాంగం ఇప్పుడు భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పనతో పాటు వేగవంతంగా మౌలిక సదుపాయాల కల్పన భారీ వసతి ఏర్పాట్లు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం టీటీడీ సంస్థలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే టీటీడీలో అన్నదానంలో చేపట్టిన సంస్కరణలు,.. శ్రీవారి ప్రసాదంలో తీసుకొచ్చిన నాణ్యత పరిస్థితులు... తరహాలో తిరుమల కొండపై స్వామివారి దర్శనం శ్రీవారి భక్తులకు ఎటువంటి వెయిటింగ్ లేకుండా ఎలా కల్పించగలమో అని యోచిస్తున్నారు. ఇందుకోసం ఏఐ విధానాన్ని ఎలా వినియోగించుకోవాలని పరిస్థితులను అధ్యాయం చేస్తున్నారు. ఇప్పటికే టీటీడీలో ఉన్న కమాండ్ కంట్రోలింగ్ విధానం ద్వారా అధికారులు కార్యాలయంలో నుంచి కాలు కదపకుండా పరిస్థితిని తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుందని అంచనా వేశారు. ఏ ఐ విధానాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసి కంపార్ట్మెంట్లలో భక్తులు రోజులు తరబడి కూర్చునే పరిస్థితి లేకుండా,, కిలోమీటర్ల కొద్ది క్యూలైన్లలో పడిగాపులు పడే అవసరం లేకుండా.. ఖచ్చితంగా క్యూ లైన్ లోకి ప్రవేశించిన తరువాత రెండు మూడు గంటల్లోగా శ్రీవారి దర్శనం పూర్తి చేసుకునేలాగా భక్తులకు ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలి అనే దిశగా అధ్యయనాన్ని మొదలుపెట్టారు. తిరుమల కొండపై ప్రస్తుతం 68.90 శాతం మాత్రమే ఉన్న అటవీ పచ్చదనం ఉంది. కానీ ఇటీవల ప్రభుత్వానికి దీన్ని 89. 2 శాతంగా ఉన్నట్టు ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని మభ్యపెట్టారు. అయితే ఇకపై ఈ సహజత్వాన్ని కాపాడేందుకు ఇకపై ఎటువంటి వృక్షాలను నేలకూల్చకుండా మొక్కలను వీలైనంతవరకు పెంచే కార్యక్రమాన్ని చేపడతారు. తిరుమలలో వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు భక్తులందరికీ తెలిసేలా ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను కూడా ఏర్పాటు చేస్తారు. తిరుమల తిరుపతి ఘాట్ రోడ్లలో విపరీతమైన పొగను కాలుష్యం వెదజల్లుతున్న వాహనాలను పూర్తిగా నిషేధించాలనే యోచన చేస్తున్నారు. ప్రస్తుతం తిరుమల తిరుపతిలో మధ్య 4000 ట్యాక్సీలు అద్దెకు తిరుగుతున్నాయి. వీటితో పాటు రోజుకు మొత్తం 15వేల వాహనాలు తిరుమలకు చేరుకుంటున్నాయి. అయితే కొండపై ప్రస్తుతం ఉన్న పరిస్థితికి కేవలం 6,800 వాహనాలకు మాత్రమే పార్కింగ్ చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయి. ఈ కారణంగా ప్రతినిత్యం కొండపై ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయి రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేసుకుంటున్నారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చడానికి టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించింది. తిరుపతిలో భక్తుల కోసం నిర్మించదలచిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ మల్టీ స్టోర్ భవనాలు ప్రదేశంలో నుండి నేరుగా తిరుమలకు తిరుపతికి 100 ఎలక్ట్రికల్ బస్సులను ఉచితంగా ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ ఎలక్ట్రికల్ బ్యాటరీ ద్వారా నడిచే పొల్యూషన్ ఫ్రీ వాహనాలను టీటీడీకి విరాళంగా ఇచ్చేందుకు ఇప్పటికే తయారీ సంస్థ ముందుకు వచ్చింది. ఒక్కో బస్సు 1•23 కోట్లు ఖర్చు అవుతుందని అంటే దాదాపు 150 కోట్ల రూపాయల మేరకు ఖర్చు అయ్యే వంద బస్సులను టీటీడీకి విరాళంగా ఇచ్చి వాటి నిర్వహణ బాధ్యతలను కూడా చూసేందుకు దాతలు టీటీడీకి ఇప్పటికే అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఈ ప్రయత్నం కనుక విజయవంతం అయితే ప్రతిరోజు తిరుమల కి వెళుతున్న నాలుగువేల టాక్సీలను నిషేధించనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు గా భక్తులు తీసుకొచ్చే కార్లు కూడా అనుమతించకుండా తిరుపతిలోనే పార్కింగ్ చేసుకుని కేవలం ఎలక్ట్రికల్ బస్సుల ద్వారా మాత్రమే భక్తులందరూ తిరుమలకు చేరుకునేలా ప్రణాళిక భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నారు. అలాగే ఇప్పుడున్న అలిపిరి టోల్ గేట్ సముదాయం ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా పూర్తిస్థాయిలో భక్తులకు భక్తి భావం కలిగించేలా సరికొత్త రూపకల్పనతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నూతన టోల్గేట్ సముదాయాన్ని భారీ ఎత్తున ఆధునీకరించాలని టీటీడీ పాలక మండలి భావిస్తోంది. ఇందులో భాగంగా టోటల్ స్కానింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నారు. వాహనంతో పాటు అందులో ప్రయాణించే భక్తులను కూడా ఎటువంటి డిస్టర్బ్ లేకుండా స్కానింగ్ చేసే విధానం నూతన యంత్రాలను టోల్గేట్ లో ఏర్పాటు చేస్తారు. వీటన్నింటికీ అనుసంధానమైన తిరుమల కొండపై పరిమితంగా ఉన్న స్థలంలో భక్తులకు అపరిమితమైన సౌకర్యాలను కల్పించే పరిస్థితి లేకుండా చూస్తూ కేవలం శ్రీవారి దర్శనం కోసం మాత్రమే కొండపైన వచ్చేలా భక్తులకు తిరుపతిలోని అలిపిరి ప్రాంతంలో ఆ రెండు ప్రాంతాలలో ఉన్న 25 ఎకరాలను పక్కనే ఉన్న 42 ఎకరాలను ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ మల్టీ భవనాల సముదాయాలకు ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ లో తిరుమలకు వచ్చే భక్తులకు కావలసిన అన్ని సదుపాయాలను అంటే శ్రీవారి దర్శనం టోకెన్లు భారీ మల్టీ స్టోర్ పార్కింగ్, బస చేసేందుకు స్మార్ట్ గదుల నిర్మాణం, వసతి సదుపాయాలు, సామాన్య భక్తులకు లాకర్లు స్నానపు గదులు వినోదానికి కావలసిన ఆధ్యాత్మిక కార్యక్రమాల ఏర్పాట్లు భక్తులు ఊహించని విధంగా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి ఒకే చోట ఉండేలా ప్లాన్ చేశారు. ఈ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ మల్టీస్టోర్డ్ భవనాల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ఈవో రవిచంద్ర లో చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి కేటాయించే సమయాన్నిబట్టి నెలరోజుల్లోపుగా ఈ భవనానికి శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టాలని భావిస్తున్నారు. కొన్నేళ్ల క్రితమే ముఖ్యమంత్రి ఆలోచనల లో ఉన్న ఈ భవనాల నిర్మాణ ఖర్చు కూడా తొలుత 125 కోట్లు అని ప్రాథమికంగా అంచనా వేయగా ప్రస్తుతం ఈ వీటిని నిర్మాణ ఖర్చు 500 కోట్ల నుంచి 650 కోట్ల వరకు కావచ్చని అంచనాలు విపరీతంగా పెరిగాయి.

# అన్న ...ఆశీర్వదించండి





**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 31:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ కుమారుడు మాతంగి చైతన్య లా విద్య చేస్తూ రాజకీయాల పట్ల ఆసక్తికరంగా ఉండడంతో ఆదివారం మర్యాదపూర్వకంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సోదరులకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాజకీయాల్లో యువతరం రావాలని, వారిని ప్రోత్సహించేలా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువ నేత లోకేష్ లు చర్యలు తీసుకోవడంతో పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి యువతరం రాజకీయాల్లోకి రావాలన్న పిలుపు మేరకు జిల్లా నాయకుడు మాతంగి కృష్ణ తన కుమారుడు మాతంగి చైతన్య క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని నిర్ణయించారు. ఈ మేరకు కోటంరెడ్డి సోదరులను కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నట్టు తెలిపారు.

# పెన్షన్ దారులకు ఇంటి వద్దకే పెన్షన్ వస్తుంది.. ఎంపీడీవో లలిత

**ధర్మవరం మే 31 (మనసులో మాట)**



మండల పరిధిలోని 14 స్వర్ణ గ్రామ సచివాలయ 120 మంది ఉద్యోగులచే పెన్షన్దారుల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో లలిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం గ్రామ పంచాయితీలలో 6,681 మందికి రూ. 2కోట్ల 97 లక్షల 50వేల 500 రూపాయలు పెన్షన్ దారులు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పెన్షన్ ఇచ్చే అధికారులకు గానీ సిబ్బందికి గాని ఎటువంటి లంచము ఇవ్వరాదని, అలా ఎవరైనా అడిగిన ఎడల మాకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడ కూడా గుంపులు, గుంపులుగా పెన్షన్లు తీసుకోరాదని, అలా తీసుకుంటే సంబంధిత పెన్షన్ అధికారిపై కఠినమైన చర్యలు ఉంటాయని, తప్పనిసరిగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని వారు స్పష్టం చేశారు. పట్టణములో పెన్షన్ దారులకు 120 మంది స్వర్ణ గ్రామ సచివాలయ ఉద్యోగులు జూన్ 1వ తేదీ, 2వ తేదీలలో మాత్రమే పంపిణీ చేస్తారని తెలిపారు. కావున పెన్షన్ దారులు తమ ఇంటి వద్దనే ఉండి, పెన్షన్ తీసుకోవాలని తెలిపారు. 12 రకాలైన పెన్షన్లలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత, అభయహస్తం, వివిధ కళాకారులు, డయాలసిస్, సైనిక్ సైన్యం, మత్స్యకారులు తదితర వారికి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ తనిఖీలను ఎంపీడీవోతో డిప్యూటీ ఎంపీడీవో, గ్రామ స్వర్ణ సచివాలయ ఉద్యోగుల మేనేజర్ శేషావలి , ఏవో నబిరసూల్ పర్యవేక్షణ చేస్తారన్నారు. కావున పెన్షన్దారులు పెన్షన్ పంపిణీ విషయంలో సహకరించాలని తెలిపారు.

# ఇరుగాలమ్మ ను దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ సోదరి




**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 31:**
నగరంలోని మూలాపేట శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోదరి విజయదుర్గ, వెంకటేష్ దంపతులు ఇన్ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్. శివప్రసాద్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంభహారతుల కార్యక్రమములో పాల్గొన్నారు. ముందుగా చైర్మన్ మరియు కార్యనిర్వహణాధికారి, ట్రస్టుబోర్డు సభ్యులు, ప్రధాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి అర్చకస్వాములు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు కమిటీ చైర్మన్ ఒట్టూరు సురేంద్ర యాదవ్ , క్లస్టర్ ఇన్చార్జ్ భానుశ్రీ , కార్యనిర్వహణాధికారి వి. గిరికృష్ణ , ట్రస్టుబోర్డు కమిటీ సభ్యులు, 41వ డివిజన్ అధ్యక్షులు ఉచ్చూరు సురేష్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ ఫోన్లలో శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోండి



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**
వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసి, అప్పట్లో అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లని మోసం చేసింది నిజం కాదా అని టిడిపి నాయకులు వైసీపీ నాయకుల పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేసకాల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇచ్చి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అయితే గొడ్డలి పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అవ్వక తవ్వకలు జరిగాయి అంటూ తెలపడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గత ఏడాది 16,347 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో ఉత్తీర్ణత సాధించిన 15,949 మంది యువతకు ఉపాధ్యాయులుగా భర్తీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కూడా ఏడు పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ వైయస్సార్సీపి పార్టీ వాళ్లకు ఇష్టం లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిబిఎన్ రామకృష్ణ, బీరే శ్రీనివాసులు, శామ్యూల్ ,ఆజాద్ పాల్గొన్నారు.

# విద్యే అభివృద్ధికి మార్గం... ప్రతిభకు ఘన సత్కారం




**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 31:**
ఎస్పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన ప్రతిభా పురస్కారాలు-2026 కార్యక్రమం నెల్లూరు లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం నుండి ఏపీ దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, డివిజనల్ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఏపీ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షులు గుత్తి త్యాగరాజు పాల్గొని విద్యార్థులను అభినందించారు. "విద్య ద్వారానే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యం" అని పేర్కొంటూ, ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఉత్తేజం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్, ప్రధాన కార్యదర్శి కొండా మాధవయ్య (రిటైర్డ్ ఏ ఈ ), కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వెంబలూరు రైతులకు అండగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి





- **అధికారుల ఏకపక్ష చర్యలు సహించం.. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం**
- **రైతుల హక్కుల కోసం అవసరమైతే కోర్టుల వరకు వెళ్తాం : నేదురుమల్లి**

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 31:**
వెంకటగిరి నియోజకవర్గం పరిధి లోని వెంబులూరు గ్రామంలో పట్టా భూమిలో సాగు చేస్తున్న నిమ్మ చెట్ల తొలగింపు ఘటనపై వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ఆదివారం స్పందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన బాధిత రైతులు పూల వెంకటేశ్వర్లు, పూల కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ, రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకుండా రాత్రివేళ పోలీసు బందోబస్తుతో భూముల్లోకి ప్రవేశించి చెట్లను తొలగించడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజల ఆస్తులు, హక్కులను కాపాడాల్సిన అధికారులు భయాందోళనలు సృష్టించే విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. రైతుల పక్షాన వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేసిన ఆయన, ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు బాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే న్యాయపోరాటం కూడా చేపడతామని వెల్లడించారు.

# మన్నారపు రవి సోదరి మృతికి నేదురుమల్లి నివాళి

**నెల్లూరు జిల్లా బ్యూరో / సైదాపురం (మనసులో మాట) మే 31:**
వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మన్నారపు రవికుమార్ సోదరి ప్రమీలమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు ఆదివారం వారి నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా పార్థివ దేహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.





మనసులో మాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- మండల కార్యాలయాల్లో తహసిల్దార్లు ఎంపీడీవోలు ఇతర మండల అధికారులు వినతులు స్వీకరిస్తారు
- ఆర్డీవో కార్యాలయాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని స్వీకరిస్తారు
- ఎండ తీవ్రత దృష్ట్యా అత్యవసరం అయితేనే ఫిర్యాదుదారులు జిల్లా కలెక్టరేట్ కు రావాలి
- -జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:**
జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో పి జీ ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కార్యాలయంలో తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు, ఆర్డీవో కార్యాలయాల్లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని వినితలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు సంబంధించి ప్రజలు తమ అర్జీలను మండల కార్యాలయాలు లేక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తమ వినతులను సమర్పించవచ్చని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్ప అర్జీదారులు వినతులు సమర్పించడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టరేట్ కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గూడలి ఆలయంలో హుండీ లెక్కింపు



**గూడూరు /కోట ( మనసులో మాట )మే 31:**
కోట మండల పరిధి లోని గూడలి కొండ కింద వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి వారి ఆలయ హుండీని శనివారం సాయంత్రం ఆలయ కమిటీ వారు లెక్కించడం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి 27 నుండి మే 30 వరకు మూడు నెలల కాలం సేకరించిన నాలుగు హుండీలలోని నగదును లెక్కించారు. 75, 308/ రూపాయలు నగదు అందరి సమక్షంలో లెక్కించబడింది. అనంతరం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ మూడు నెలల కాలంలో ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు కూడా జరిగాయన్నారు. ఈ నగదు మొత్తాన్ని బ్యాంకులో జమచేసి ఆలయ అభివృద్ధికి ఆలయంలో పనిచేస్తున్న అర్చకులు ఇతరత్రా సేవకులకు జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఈవో పెంచల వరప్రసాద్, ఇన్స్పెక్టర్ సుధీర్, కొందరు గ్రామ పెద్దలు ఉన్నారు.

# తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్-1861 సెక్షన్-30 అమలు






- ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలకు ముందస్తు లిఖితపూర్వక అనుమతి తప్పనిసరి
- ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట )మే 31:**
ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ మరియు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా, తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్1861లోని సెక్షన్30 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సబ్‌డివిజనల్ పోలీస్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, తిరుమల ప్రాంతాలకు దేశ విదేశాల నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనార్థం తరలివస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు 01062026 నుండి 30062026 వరకు అమల్లో ఉంటాయి. ఈ కాలంలో తిరుపతి జిల్లా పరిధిలో ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా ఇతర సామూహిక కార్యక్రమాలు నిర్వహించకూడదు.

# గుడిమల్లం–శ్రీకాళహస్తి–తిరుపతి మధ్య ఆర్టీసీ బస్సుల ఏర్పాటు కోరిన ఆలయ చైర్మన్

**ఏర్పేడు (గుడిమల్లం) మే 31 (మనసులో మాట) :**
శ్రీపరశురామేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులను కలిసి గుడిమల్లం- శ్రీకాళహస్తి - తిరుపతి మధ్య బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధాకర్ , మంగళం డిపో మేనేజర్ స్టార్ కృష్ణ , ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మరియు ఇతర అధికారులతో సమావేశమై తిరుపతి నుండి గుడిమల్లం, గుడిమల్లం నుండి శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తి నుండి తిరుపతికి బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ఈ ప్రతిపాదన ఉపయోగపడుతుందని చైర్మన్ వివరించారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ అధికారులు ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, త్వరలోనే ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపడతామని, దేవస్థానం అభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు.





# ప్రముఖ వైద్యులు మునుస్వామి దుర్మరణం



**తడ (మనసులో మాట) మే 31:**

తడ మండలం మాంబట్టు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మునిస్వామి ఆదివారం నాడు ఉదయం దుర్మరణం చెందారు. తిరుపతి పట్టణంలోని స్విమ్స్ హాస్పిటల్ నందు ప్రముఖ వైద్యులు గా గుర్తింపు కలిగి ఎందరో రోగులకు తనదైన నైపుణ్యంతో వైద్య సేవలు అందించిన డాక్టర్ మునుస్వామి మరణం ఆ ప్రాంత వాసులను దిగ్భ్రాంత పరిచింది.అపాచీ రోడ్ లో ప్రయాణిస్తున్న డాక్టర్ మునిస్వామి కారు యొక్క వెనక టైరు ఒకసారి పేలడంతో సమీపంలోని వేప చెట్టును ఢీ కొట్టి దుర్మరణం పాలవడం జరిగింది. తన స్వగ్రామం మాంబట్టు లోని దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు హాజరు కావడానికి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆ ప్రాంతవాసుల్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. తడ ఎస్సై కొండపనాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డాక్టర్ మునుస్వామి మృతికి చింతామోహన్ సంతాపం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31**



స్విమ్స్ ఆస్పత్రిలో నిరుపేద రోగులకు విశిష్ట సేవలు అందించిన డాక్టర్ మునిస్వామి ఆకస్మిక మృతికి కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రజా వైద్యుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న డాక్టర్ మునిస్వామి స్విమ్స్ లో ఎమర్జెన్సీ విభాగంలో రోగులకు అందుబాటులో ఉంటూ, ప్రేమ పూర్వక, ఆత్మీయ పలకరింపుతో, సేవా దృక్పథంతో వైద్య వృత్తిలో మానవీయ కోణాన్ని చాటి చెప్పారన్నారు. ఆయనతో తనకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉందన్నారు. డాక్టర్ గారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. స్విమ్స్ ఆస్పత్రికి,నిరుపేద రోగులకు,సమాజానికి తీరని లోటన్నారు. డాక్టర్ మునిస్వామి నైట్ డ్యూటీలో వుండి, ఉదయం 6 గంటల వరకు విధులు నిర్వహించి, తన స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సాయి కిషోర్ జూనియర్ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పలమనేరుమే 31 ( మనసులో మాట):**



గంగవరం మండలంలో సాయి కిషోర్ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కళాశాలను ప్రారంభించిన పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనకు ఘనంగా స్వాగతం తెలియజేసి జ్ఞాపికలతో సన్మానించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు గల విద్యా సంస్థల ఏర్పాటుతో విలువలతో కూడిన విద్య అందుతుందని ఆ కోవకు చెందిన సాయి కిషోర్ కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలమనేరు పట్టణ, కుట్టి, కోటి, భాస్కర్ యాదవ్, గంగవరం మండల టీడీపీ నాయకులు సోమశేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

# నాయుడుపేట లో జూన్ 2న వైఎస్సార్సీపీ 'బూత్ లెవెల్ ఏజెంట్ల' అవగాహన సదస్సు

- **- ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి!**
- **మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'పై విస్తృత స్థాయి సమావేశం.**
- **ఎన్నికల నిర్వహణ, బూత్ స్థాయి వ్యూహాలు, సంస్థాగత బలోపేతంపై ఏజెంట్లకు కీలక దిశానిర్దేశం.**
- **డీఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగే సదస్సుకు పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు అందరూ తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి.**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 31:**



మండల పరిధిలోని బూత్ స్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయడం మరియు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా వచ్చే మంగళవారం నాయుడుపేట పట్టణం లో వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన సదస్సును భారీ ఎత్తున నిర్వహించనున్నారు. స్థానిక డీఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఉదయం 9:00 గంటలకు ఈ ప్రతిష్టాత్మక సమావేశం ప్రారంభం కానుంది. సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన జరగబోయే ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

''స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'' ప్రక్రియపై కీలక చర్చ - భవిష్యత్ కార్యాచరణ

ఈ సదస్సులో ముఖ్యంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిపాదించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తిస్థాయిలో సాంకేతిక అవగాహన కల్పించనున్నారు. దీంతో పాటు బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాల సవరణ, చేర్పులు, మార్పుల సమయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలు, పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణతో పాటు రాబోయే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నారు. ఈ అంతర్గత ప్రాధాన్యత కలిగిన సమావేశానికి నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులతో పాటు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ ఒక్కరు కూడా మిస్ కాకుండా తప్పనిసరిగా సకాలంలో హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ ముఖ్య నాయకత్వం పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# భూమి లేని పేదలకు తిప్ప భూములు పంచే వరకు పోరాటం ఆగదు







- **కొమ్మరపూడిలో సీపీఐ ఎర్రజెండా ఆవిష్కరణ – భారీ ర్యాలీ, బహిరంగ సభ**

నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 31:

నెల్లూరు రూరల్ మండలం కొమ్మరపూడి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అరిగెల సాయి, సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వివేకం రామరాజు " జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, అరుంధతి వాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకున్నారు. కొప్పాల చిన్న అంకయ్య అధ్యక్షతన సభ నిర్వహించగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతు తెలిపారు. సభలో నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అరిగెల సాయి, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి వివేకం రామరాజు మాట్లాడుతూ "పేదల ఐక్యత వర్ధిల్లాలి", "దున్నేవాడికే భూమి" అనే నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. పేదల హక్కుల కోసం సీపీఐ ఎప్పటికీ ముందుంటుందని,కొమ్మరపూడి తిప్ప భూముల విషయంలో కూడా రాజీ లేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భూస్వాముల ఆగడాలు చెల్లవని, ఎవరు అడ్డొచ్చినా పేదల హక్కుల సాధన కోసం పోరాటాన్ని ఆపలేరని హెచ్చరించారు. సీపీఐ నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ""కామ్రేడ్ కొప్పోలు చిన్న అంకయ్య"" మాట్లాడుతూ కొమ్మరపూడి తిప్ప భూములను కేవలం ఒకే వర్గానికి కాకుండా అన్ని సామాజిక వర్గాల పేదలకు సమానంగా కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఓసీ పేదలు సహా ప్రతి నిరుపేద కుటుంబానికి భూమిపై సమాన హక్కు ఉందని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న 371 ఎకరాల తిప్ప భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేసే వరకు సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. గతంలో సీపీఐ పోరాటాల ద్వారానే అనేక గ్రామాల్లో వేలాది ఎకరాల భూములు పేదలకు దక్కాయని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో కొమ్మరపూడి తిప్ప భూములను కూడా పేదలకు సాధించి తీరుతామని హామీ ఇచ్చారు.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కొమ్మరపూడి గ్రామంలో సీపీఐ ఎర్రజెండా ఎగరాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. "తిప్ప భూముల్లో పేద వర్గాలకు సమాన హక్కులు కల్పించాలి - 371 ఎకరాల భూమిలో ప్రతి నిరుపేదకు వాటా దక్కే వరకు సీపీఐ పోరాటం ఆగదు" అని సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాడి లీలా మోహన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి తల్లు శీనయ్య, సిపిఐ నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి వై ఆదినారాయణ,సిపిఐ కొమ్మరపూడి గ్రామ శాఖ కార్యదర్శి కాకి నాగరత్నం,ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, తిప్ప భూమి సాధన కమిటీ సభ్యులు జనార్దన్ సుబ్బయ్య, ఎస్కే మస్తాన్, రఫీ, విష్ణు, చంద్రగిరి చిన్నయ్య, శీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

## సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అవగాహన




**పలమనేరు మే 31 ( మనసులో మాట ):** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (వరల్డ్ ఏంటి తోభాకా డే ) సందర్భంగా పలమనేరు పట్టణంలోని సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) పలమనేరు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎంఏ పలమనేరు శాఖ అధ్యక్షులు డా. యుగంధర్, ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు, రోగులకు వారి కుటుంబ సభ్యులకు పొగాకు వినియోగం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యల గురించి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. యుగంధర్ మాట్లాడుతూ... పొగాకు ప్రపంచవ్యాప్తంగా నివారించగలిగే మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా నిలుస్తోందన్నారు. సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ, జర్దా పాన్ మసాలా వంటి పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు అధిక రక్తపోటు పక్షవాతం శ్వాసకోశ వ్యాధులు క్షయవ్యాధి వంటి అనేక ప్రాణాంతక సమస్యలకు పొగాకు ప్రధాన కారణమని వివరించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొగ తాగేవారితో పాటు వారి చుట్టూ ఉండే కుటుంబ సభ్యులు కూడా పాసివ్ స్మోకింగ్ కారణంగా అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు మరియు వృద్ధులు దీనివల్ల ఎక్కువ ప్రమాదాన్ని ఎదుర్కొంటారని తెలిపారు. పొగాకు అలవాటును మానేయడం ద్వారా ఆరోగ్యంలో వేగంగా సానుకూల మార్పులు కనిపిస్తాయని డా. యుగంధర్ వివరించారు. పొగ తాగడం మానేసిన కేవలం 20 నిమిషాలలోనే రక్తపోటు, గుండె స్పందన సాధారణ స్థితికి చేరుకోవడం ప్రారంభమవుతుందని తెలిపారు. 12 గంటలలో శరీరంలోని కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు తగ్గి రక్తంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతుందని చెప్పారు. 2 నుండి 12 వారాల వ్యవధిలో రక్తప్రసరణ మెరుగుపడి ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా పెరుగుతుందని వివరించారు.అలాగే ఒక సంవత్సరం పాటు పొగాకు వినియోగానికి దూరంగా ఉంటే గుండె జబ్బుల ప్రమాదం దాదాపు సగానికి తగ్గుతుందని, ఐదు సంవత్సరాల తరువాత పక్షవాతం వచ్చే ప్రమాదం కూడా సాధారణ వ్యక్తులతో సమాన స్థాయికి చేరుతుందని పేర్కొన్నారు.పదేళ్ల తరువాత ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని పదిహేను సంవత్సరాల తరువాత గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పొగాకు ఎప్పుడూ ఉపయోగించని వ్యక్తుల స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పొగాకు మానడం కష్టమైనప్పటికీ అసాధ్యం కాదని, కుటుంబ సభ్యుల సహకారం, వైద్యుల సలహాలు, కౌన్సెలింగ్, బలమైన సంకల్పం ఉంటే ఎవరైనా ఈ అలవాటును పూర్తిగా విడిచిపెట్టగలరని ఆయన చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ప్రజలందరూ పొగాకు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, తమ కుటుంబాలను భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోగులు, వారి కుటుంబ సభ్యులు ప్రజలు పొగాకు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పొందారు .ఈ కార్యక్రమంలో సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ఐఎంఏ సభ్యులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తే కిట్ ద్వారా పరీక్షలు - మోహన్ రెడ్డి




**పలమనేరు మే 31 ( మనసులో మాట) :** జిల్లా ఎస్పీ తుషార్ డూడే ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పి డేగల ప్రభాకర్ సహకారంతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆదివారం విలేకరుల సమావేశాన్ని సీఐ మోహన్ రెడ్డి, నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇకమీదట పలమనేరు పరిసర ప్రాంతాలలో యువకులు, పురుషులు ఎవరైనా గంజాయి సేవిస్తే వారికి కిట్టు ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పలమనేరు పట్టణం నందు, మండలంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కర్డన్ సెర్చ్ నందు ఏడు మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ వచ్చిందన్నారు. పోలీసు వారు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడమేమనగా గంజాయి డ్రగ్స్ సేవించిన ఎడల వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు, పలమనేరు అర్బన్ ఎస్సైలు లోకేష్ రెడ్డి, స్వర్ణ తేజ, ఎస్ టి ఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సందేశాలు యువతకు మార్గదర్శకం : కోలా ఆనంద్



- బిజెపి పార్టీ కార్యాలయంలో రాజమాత అహల్యాబాయి హోల్కర్ జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి మే 31 (మనసులో మాట) :** శ్రీకాళహస్తిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ 134వ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అధ్యక్షతన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ప్రధానమంత్రి ప్రసంగంలో దేశాభివృద్ధి, యువత ప్రగతి, సామాజిక బాధ్యతలకు సంబంధించిన పలు అంశాలను ఆసక్తిగా తిలకించారు.అనంతరం అహల్యాబాయి హోల్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ, దేశ ప్రజలను ఉత్తేజపరిచే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని ప్రస్తావించే అంశాలు ముఖ్యంగా యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.రాజమాత అహల్యాబాయి హోల్కర్ దేశంలోని పలు ప్రముఖ ఆలయాల పునర్నిర్మాణంలో విశేష కృషి చేశారని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, అమర్నాథ్, కృష్ణారెడ్డి, ప్రజ్ఞాశ్రీ , రంగయ్య, భరత్ నాయుడు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పొదలకూరు శ్రీ చైతన్య లో కుల వివక్ష...

- దళిత ఉపాధ్యాయులకు వేధింపులు...
- ఇప్పటికే దళిత వర్గానికి చెందిన ప్రిన్సిపాల్ ఆత్మహత్య..
- ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఇంకా దళితులకు వేదింపులేనా
- వేధింపులపై చర్యలు తీసుకోవాలంటున్న దళిత వర్గాలు..




**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 32:** నెల్లూరు జిల్లా పొదలకూరులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యంపై దళిత వర్గానికి చెందిన ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత వర్గానికి చెందిన మాజీ ప్రిన్సిపాల్ సునీల్ ఆత్మహత్య మరువకముందే పాఠశాలలో పనిచేస్తున్న కొంత మంది దళిత టీచర్లను లక్ష్యంగా చేసుకుని వారి పై మానసిక ఒత్తిళ్లు తెచ్చి, వారకై వారే స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదిలేలా పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చదువు చెప్పే విషయంలోనూ కుల వివక్ష చూపుతున్నారని, పాఠశాల ప్రైమరీ ఇన్చార్జి, ప్రిన్సిపాల్, డీన్‌తో పాటు కొంతమంది సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేదని బాధితులు అంటున్నారు. సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, వేధింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు మరియు స్థానిక దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రైమరీ ఇన్చార్జ్ క్వాలిఫికేషన్ లేకపోయినా ఆమెకు అనుకూలంగా ఉన్న అగ్రకులాలకు సంబంధించిన వారిని మాత్రమే టీచర్లు గా నియమిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు. అంతా నా ఇష్టం నన్ను అడిగే వారు ఎవరు.. నేను చెప్పిందే వేదం.. శ్రీ చైతన్య యాజమాన్యం నా గుప్పెట్లో ఉంది నేనేమి చెబితే ఆర్ ఐ , మరియు AGM అదే శిరసా వహిస్తారు. అనే పొగరుతో దళిత టీచర్లను మాటలతో హింసిస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారు. ఈ ప్రిన్సిపాల్, డీన్, ప్రైమరీ ఇన్చార్జిలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని దళిత ఉపాధ్యాయులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు.

## ప్రముఖ వైద్యుడు మునుస్వామికి నివాళులర్పించిన మాజీ మంత్రి - పరసరత్నం



**తడ (మనసులో మాట) మే 31:** తడ మండలం మాంబట్టు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు మునుస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ప్రాంత ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ప్రజల ఆరోగ్య సంరక్షణనే జీవిత లక్ష్యంగా భావించి సేవలందించిన ఆయన అకాల మరణం వైద్య రంగానికి తీరని లోటుగా మారింది. డాక్టర్ మునుస్వామి మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి పరసరత్నం ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ, డాక్టర్ మునుస్వామి సేవలను కొనియాడారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన మంచి వైద్యుడిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో వైద్యుడిగా సేవలందించిన డాక్టర్ మునుస్వామి తన ప్రతిభ, నైపుణ్యం, మానవతా దృక్పథంతో వేలాది మంది రోగుల అభిమానాన్ని సంపాదించారు. ఆయనను ప్రజలు కేవలం వైద్యుడిగానే కాకుండా ఆపదలో అండగా నిలిచే వ్యక్తిగా భావించేవారు. నిరుపేదలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా వైద్య సేవలు అందించడంలో ఆయన ముందుండేవారు అని మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం తెలిపారు.

## డిజిటల్ యుగంలో కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి



- - రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు హరి యాదవ్

**శ్రీకాళహస్తి మే 31 (మనసులో మాట) :** శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో సిఎస్సి అకాడమీ నందు కంప్యూటర్ పరిజ్ఞానంపై కోర్సు పూర్తయిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం నాయకులు హరి యాదవ్ మరియు శ్రీకాళహస్తి సీనియర్ న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు పాల్గొన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం కోర్సు పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు అతిథుల చేతులు మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేశారు. అతిథులు మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని, అలాగే ప్రస్తుత ఉన్న పోటీ ప్రపంచంలో ప్రతి పరీక్ష కంప్యూటర్ లోనే జరుగుతుందన్నారు. ఎంసెట్ , లాసెట్, ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ మొదలైన ఉద్యోగ, విద్య సంబంధించిన పరీక్షలన్నీ కంప్యూటర్ ద్వారానే విద్యార్థులు రాస్తున్నారు, దానికి పరిజ్ఞానం కోసం ఇలాంటి కోర్సులు పూర్తి చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడి భావి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.

# నేటి నుండి ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు ప్రీ -పెయిడ్ విధానం

- ఎపిఎస్పిడిసిఎల్ లో 15 కోట్లతో 34,496 ప్రీ-పెయిడ్ సర్వీసులకు రీఛార్జ్




**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:** ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రీపెయిడ్ విధానం ఈ యేడాది జూన్ 1వతేదీ నుంచి అమల్లోకి రానుంది. సంస్థ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల విద్యుత్ వినియోగం, బిల్లింగ్ అంశాల్లో పాదర్శకతను పెంపొందించేందుకు వీలుగా స్మార్ట్ మీటర్లను ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లుగా మార్చాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల బకాయిల సమస్య నుంచి బయటపడడమే కాకుండా విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ కొనుగోలు సామర్థ్యంపై ఒత్తిడిని అధిగమించేందుకు ప్రీపెయిడ్ విధానం తోడ్పాటునందిస్తోంది. ప్రీపెయిడ్ మీటరింగ్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవడం, విద్యుత్తు పొదుపు, బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం వుంటుంది. అంతేకాకుండా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారుల్లో జవాబుదారీతనం మరింత పెరుగుతుంది.రూ. 15 కోట్లతో 34,496 సర్వీసులకు రీఛార్జ్ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు , మున్సిపాలిటీలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర ప్రధాన సర్వీసులకు సంబంధించి నెల్లూరు జిల్లాలో 4,735 సర్వీసులకు రూ. 1.19 కోట్లు, తిరుపతి జిల్లాలో 4,942 సర్వీసులకు రూ. 2.29 కోట్లు, చిత్తూరు జిల్లాలో 4,193 సర్వీసులకు రూ. 1.63 కోట్లు, అన్నమయ్య జిల్లాలో 4,324 సర్వీసులకు రూ. 1.68 కోట్లు, కడప జిల్లాలో 4,520 సర్వీసులకు రూ. 1.98 కోట్లు, అనంతపురం జిల్లాలో 2,829 సర్వీసులకు రూ. 1.41 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాలో 2,432 సర్వీసులకు రూ. 88.81 లక్షలు, కర్నూలు జిల్లాలో 3,243 సర్వీసులకు రూ. 1.63 కోట్లు, నంద్యాల జిల్లాలో 3,278 సర్వీసులకు రూ. 1.54 కోట్లతో సంస్థ రీఛార్జ్ చేయడం జరిగింది. ఈ సర్వీసులన్నింటినీ కొన్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఈవాలెట్ ద్వారా రీచార్జ్ రీఛార్జ్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది. ఆయా విభాగాలు బిల్లింగ్ సైకిల్ కు సంబంధించిన విద్యుత్ చార్జీలు, స్థిర చార్జీల మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించడం జరుగుతోంది. పరిధిలో మిగిలిన ప్రభుత్వ సర్వీసులకు కూడా దశలవారీగా ప్రీపెయిడ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చేందుకు సంస్థ అవసరమైన చర్యలు చేపడుతోంది.

### రీఛార్జ్ చేసుకుంటేనే విద్యుత్తు - సిఎండి శివశంకర్ లోతేటి

ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు ప్రీపెయిడ్ విధానం ద్వారా రోజువారీ విద్యుత్ వినియోగ చార్జీలను బ్యాలెన్స్ నుంచి మినహాయించడం, ఆ బ్యాలెన్స్ నిర్దిష్ట కనిష్ట పరిమితి దిగువకు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు ఈమెయిల్/ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది. ప్రీపెయిడ్ బ్యాలెన్స్ సున్నాకు చేరినపుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఈ అంశాన్ని ప్రభుత్వ ప్రీపెయిడ్ సర్వీస్ వినియోగదారులు గుర్తించుకోవాలి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 31 (మనసులో మాట) :** తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 84 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆదివారం పాఠశాల ఆవరణంలో 198384 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవం నడుమ జరుపుకున్నారు. సుమారు 42 ఏళ్ళు అనంతరం ఒకే వేదికపై బాల్య స్నేహితులు కలుసుకుని తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రత్యేక సమావేశంలో దివంగత ఉపాధ్యాయులు, సహ విద్యార్థుల స్మారకార్థం మౌన నివాళి అర్పించారు.

### పూర్వ విద్యార్థుల తరపున స్వాగత ప్రసంగం నిర్వహణ:

ఈ సందర్భంగా నాటి గురువులు ధనలక్ష్మి, చంద్రయ్య , గౌస్ మాస్టర్, కృష్ణమనాయుడు ల ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయు రాలు లతను సత్కరించారు. గురు శిష్యుల బంధం ఎనలేనిది అని, బాల స్నేహం విడదీయరాని మధురానుభూతిని పలువురన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.

మనసులో మాట

# వాల్మీకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- **ఉమ్మడి చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘు నాయకుల డిమాండ్!**

**పలమనేరు మే 31 ( మనసులో మాట):**



గత కొన్ని దశాబ్దాలుగా వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం తమ హామీలు నిలబెట్టుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ముఖ్య వాల్మీకి సంఘ నాయకులతో పలమనేరు పట్టణంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు ప్రసంగిస్తూ గత 70 సంవత్సరాలుగా వాల్మీకి బోయలను ఎస్టీలుగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వివిధ రకాల ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న వాల్మీకులను పావులుగా వాడుకుని ఎన్నికల తర్వాత విస్మరిస్తుండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక కులాన్ని ఒకే రాష్ట్రంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రాంతానికి ఒక్క రిజర్వేషన్ చొప్పున ప్రాంతీయ విభేదాలను సృష్టించి కొన్ని జిల్లాల్లో గిరిజనులుగా కొన్ని జిల్లాల్లో బీసీలుగా విభజించి పాలించడం చాలా దారుణమైన విషయమని పేర్కొన్నారు. కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం సమంజసం కాదని అన్నారు. రెండుసార్లు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన ఇంతవరకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేకపోవడం దారుణమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మాత్రమే వాల్మీకుల సమస్యను గుర్తిస్తున్నారని, తర్వాత మా సమస్య కనుమరుగవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి కేంద్రం ద్వారా వాల్మీకులను ఎస్సీలుగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాజకీయ పార్టీలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు, న్యాయ వాది ఎల్. భాస్కర్,రిటైర్డ్ ఆర్డీఓ త్యాగరాజులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘ నాయకులు కుప్పం సురేష్, అద్దాల నాగరాజు, పొదల నరసింహులు, వాల్మీకి పురం విష్ణు చైతన్య, గంగరాజు, మాజీ సర్పంచ్ లు శ్రీనివాసులు, గంగప్ప, చలపతి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, రామచంద్ర నాయుడు, గంగవరం బాలాజి, నరసింహులు, వి. కోట జయచంద్ర నాయుడు, అశోక్, దాము, వెంకటాచలపతి, మునస్వామి, ఉప్పెనల్లి రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్



**శ్రీకాళహస్తి మే 31 (మనసులో మాట) :**

ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ గాజుల అదేన్న ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానానికి చేరుకున్న ఆయనకు ఆలయ కార్యనిర్వాహణాధికారి B.K. వెంకటేశులు సాదర స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్‌కు అంతరాలయ దర్శనం, ప్రత్యేక పూజలు, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. దర్శనానంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్ , ఏపీఆర్వో రవి మరియు దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

## ధర్మవరం డివిజన్లో 148.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు..

### డిఏఓ. ఖతిజున్ కుప్రా.

**ధర్మవరం మే 31 (మనసులో మాట):**

మే 30 వ తారీకు కురిసిన వర్షపాతం లో ధర్మవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో మొత్తం 148.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని ఖతిజున్ కుప్రా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో 61.4 మిల్లీమీటర్లు, బత్తలపల్లి లో 34.4 తాడిమర్రిలో 6.2, ముదిగుబ్బలో 8.6, కనగానపల్లి లో 13.4, చెన్నె కొత్తపల్లిలో 14.6, రామగిరి లో 9.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని వారు తెలిపారు. అధికంగా వర్షపాతం నమోదైన మండలం ధర్మవరం 61.4 మిల్లీమీటర్లు నమోదు కావడం జరిగిందన్నారు. అతి తక్కువ వర్షపాతం తాడిమర్రిలో 6.2 మిల్లీమీటర్ల నమోదు కావడం జరిగిందన్నారు.

## ప్రథమ చికిత్సతో ప్రాణాపాయస్థితి నుండి రక్షించవచ్చు




**శ్రీకాళహస్తి మే 31 (మనసులో మాట) :**



శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం హాస్పిటల్ లో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (PMP) కు ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఫెడరేషన్ కార్యదర్శి ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి చికిత్సకు మొదలు ప్రథమ చికిత్స, ప్రథమ చికిత్స అంటే ప్రమాదం, గాయం లేదా అకస్మాత్తుగా అనారోగ్యం కలిగిన వ్యక్తికి వైద్యుడు వచ్చేవరకు లేదా ఆసుపత్రికి తరలించే వరకు వెంటనే అందించేదే ప్రాథమిక సహాయం, ప్రథమ చికిత్స పై ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాలని ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, కాలిన గాయాలు , గుండెపోటు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితిలో సరైన ప్రథమ చికిత్స అందించడం ద్వారానే అనేక ప్రాణాలు రక్షించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం హాస్పిటల్ కోఆర్డినేటర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వివేక్ , మరియు గైనకాలజిస్ట్ ముని రాజ్యలక్ష్మి, జనరల్ సర్జన్ సుమంత్, ఆర్థో డాక్టర్ కార్తీక్ , ఎఫ్ఈఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు జడపల్లి రుద్రయ్య , జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు, శ్రీకాళహస్తి జోన్ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి ఎస్ ఎం భాష మరియు శ్రీకాళహస్తి జోన్ ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు, ఎంజీఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుడా పై నాని దుష్ప్రచారం తగదు : మాజీ చైర్మన్

- ఎమ్మెల్యే నాని అలా చేయిస్తున్నాడు
- -తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:**

తుడాలో అవినీతి జరిగిందని అక్రమం జరిగిందని రోజుకొక రీల్ లాగా తుడాపై సోషల్ మీడియాలో రిలీజ్ చేస్తున్నారు, ఇదంతా దుష్ప్రచారమే అని, ఎంఎల్ఏ పులివర్తి నాని ఈ వీటన్నింటికీ కూడా ప్రధాన కారణం అని తుడా మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విమర్శించారు. తుమ్మలగుంట లోనే పార్టీ కార్యాలయంలో ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తుడా కార్యకలాపాలపై ఏసీబీ వ్యవస్థ విచారణ చేస్తుంటే మా స్థాయిలో మేము ప్రెస్మీట్లో పెట్టి ప్రభావితం చేయకుండా నిష్పక్షపాతంగా విచారణ జరగాలని సహకరిస్తున్నాంఅన్నారు. విజిలెన్స్ ఎంక్వయిరీ చేసిన, ఏసీబీ విచారణ చేసిన ప్రెస్మీట్లో పెట్టకూడదని పెట్టడం లేదన్నారు. సోషల్ మీడియా తో పాటు కొన్ని మీడియాల ద్వారా తమపై దుష్ప్రచారం చేస్తుండడంతో విధిలేని పరిస్థితిలో వాటికి సమాధానం ఇస్తున్నామని తెలిపారు.తుడాలో వస్తున్నా విమర్శలపై 2024 జూలై 6 తేదీ సీఎం చంద్రబాబు కి మా నాన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తామేమి తప్పు చేయలేదని, అవసరమైతే ఏ విచారణ అయినా చేసుకోమని ఓ లెటర్ రాశారని గుర్తు చేశారు. 2019లో కేవలం 29 కోట్లుతో ఉన్న తుడా చాలా చిన్న సంస్థ. మా నాన్న తుడా చైర్మన్ అయినప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని 2019లో 29 కోట్లు ఉన్న బడ్జెట్ను 2024లో 400 కోట్లకు పైగా ఏడాదికి వచ్చే విధంగా కృషి చేశాం అన్నారు. వేదాంతపురంలో వైసిపి నాయకులు కబ్జాలో ఉన్న ఆస్తిని మొహమాటం పడకుండా ప్రజలకు చెందాలని కోర్టులో ఫైట్ చేసి ప్రజలకు ఇవ్వడం జరిగిందన్నారు. సూరప్ప కశంలో 100 ఎకరాలకు పైగా కూడా లేబెట్ ఎమ్మార్ కంపెనీ గవర్నమెంట్ కి ఇచ్చేస్తే, దీనిపై కూడా ఫైట్ చేసి తీసుకొచ్చాం. 45 కోట్లతో తుడా డా పార్కును అభివృద్ధి చేసాం, ప్రస్తుతం 3000 మందికి పైగా రోజు దానిని సందర్శిస్తున్నారు అన్నారు. 75 కోట్లతో అవిలాల అభివృద్ధి చేశాం, ప్రస్తుతం ఎలా ఉందో జగమెరిగిన సత్యం అన్నారు. 15 లక్షల మందికి దాదాపు వైద్య సౌకర్యాలు కల్పించాం, తుడా ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం అన్నారు. తుడాలో పనిచేసిన వారికి పెన్షన్లను ఇచ్చేందుకు కృషి చేశాం, తుడా పార్కును 45కోట్లతో అభివృద్ధి చేశాం. తాము ఏర్పాటు చేసిన బెంచీలలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. రాజమండ్రిలో చంద్రబాబు వేయించిన బెంచ్ ల విలువ 14వేలు, తుడా పరిధిలో వేయించిన బెంచ్ ల విలువ 9వేలు అని గుర్తు చేశారు. ఎంపిడిఓల ఖాతాల్లో తుడా నగదును బదిలీ చేసింది అభివృద్ధి కోసమే అన్నారు. మా కుటుంబంపై దుష్ప్రచారం మానుకోండి, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎసిబికి తాము లేఖ రాయలేదుని, చంద్రగిరి ఎమ్మెల్యే మా కుటుంబంపై కక్షకట్టి దుష్ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేసి ఆరోపణలు చేయాలి. అధికారులు ఇబ్బంది పెట్టకుండా మేము రాసినటువంటి ఒక బుక్కులో 26వ పేజీలో చాలా క్లారిటీగా ఇచ్చాం. దయచేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టండి కానీ అధికారులను ఏమాత్రం ఇబ్బంది పెట్టకండి అని సూచించారు. ప్రజల కోసం జైలుకు వెళ్ళటానికి నేను మా నాన్న, మా కుటుంబం సిద్ధంగా ఉన్నాం. వందసార్లు అయినా మేము వెళతాం. ప్రజల కోసం పోరాటం చేస్తాం వెనక్కు తగ్గం అని కుండ బద్దలు కొట్టారు. ఎటువంటి పొరపాటు మేం చేయలేదు. ఒక్క రూపాయి కూడా తప్పుడు పని చేసే సంపాదించలేదు. ఆ ఆలోచన మాకు లేదు. 2003లో మా నాన్నని అక్రమంగా అరెస్ట్ చేశారు. మా మీద పెద్ద సంఖ్యలో కేసులు పెట్టారు. మూడు నాలుగేళ్ల క్రితం రాజకీయాల్లోకి వచ్చిన నాపై అనేక కేసులు పెట్టారు. మా తమ్ముడు మీద పెట్టారు. మా కుటుంబంలోని అందరి మీద కేసులు పెట్టిన మేము ప్రజల కోసం పోరాడుతాం అన్నారు.

# శెట్టిపల్లిలో పెండింగ్ ప్లాట్ల సమస్యను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు






**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:**

తిరుపతి జిల్లా శెట్టిపల్లి లేబెట్ లో పెండింగ్ లో ఉన్న ప్లాట్ల సమస్యను తక్షణం పరిష్కరించాలని సీపీఐ(ఎం) తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఈరోజు తిరుపతి లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శెట్టిపల్లి బాధితుల సమావేశం జి. చిన్నబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ, 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అధికారులు ఇచ్చిన హామీల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకుని, పత్రికల్లో ప్రకటనల ఆధారంగా అర్హత పొందిన ప్రతి ప్లాటుదారునికి ప్లాట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అప్పట్లో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు కూడా అన్ని అర్హులైన ప్లాటుదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శెట్టిపల్లి సమస్యను పూర్తిగా పరిష్కరించామని ప్రకటిస్తున్నప్పటికీ, ఇంకా అనేక మంది తమకు ప్లాట్లు కేటాయించలేదని వినతులు అందజేస్తుండటం సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని స్పష్టం చేస్తోందన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి కనీసం 2 సెంట్ల స్థలం కేటాయించాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో పలువురు ప్లాటుదారులు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వానికి కోట్ల రూపాయలు చెల్లించినప్పటికీ, ఇప్పటికీ తమకు ప్లాట్లు కేటాయించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శెట్టిపల్లి ప్లాట్ల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తప్ప తమకు మరో మార్గం లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ నాయక్, బాబు, సుజాత, చంద్రకళ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జూన్ 1న ప్రత్యేక వేదిక

- (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం).
- అర్జీలను meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు.
- అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు....
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**మదనపల్లి, మనసులో మాట మే 31:**

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు జూన్ 1న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# సైనిక్ మరియు నవోదయ ప్రవేశ పరీక్ష కోచింగ్‌లో అగ్రగామి విశ్వం విద్యా సంస్థలు

- విశ్వం సైనిక్ & నవోదయ – 2026 బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:**

తిరుపతి నగరంలోని వరదరాజ నగర్‌లో ఉన్న విశ్వం టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో విశ్వం సైనిక్ మరియు నవోదయ ప్రవేశ పరీక్షల 2026 బ్రోచర్‌ను ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, అప్పుస్వామి నాయకులు రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, 2026 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో 300 మార్కులకు గాను 285 మార్కులు సాధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ ర్యాంకు సాధించడంతో పాటు 57 సైనిక్ స్కూల్ సీట్లు, అలాగే 2026 నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో 61 సీట్లు సాధించడం విశ్వం విద్యా సంస్థల అత్యుత్తమ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.గత 3 దశాబ్దాలుగా సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, నవోదయ విద్యాలయాల వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అగ్ర ర్యాంకులు సాధిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశ్వం విద్యా సంస్థలు విశేష కృషి చేస్తున్నాయని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా డా. ఎన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలలో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో 49 రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడంతో పాటు మొత్తం 1024 సీట్లు సాధించడం కోచింగ్ రంగంలో ఒక అరుదైన రికార్డుగా నిలిచిందన్నారు.అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, శాస్త్రీయ బోధనా విధానాలు, క్రమబద్ధమైన శిక్షణా కార్యక్రమాలు మరియు సమగ్ర కోచింగ్ వ్యవస్థ ద్వారానే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు.సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయాలు మరియు రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షలకు సంబంధించి మరింత సమాచారం కోసం 86888 88802, 93999 76999 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## పొగాకు ఉత్పత్తుల వాడకం క్యాన్సర్‌కు ప్రధాన కారణం: డాక్టర్ మర్థాల రవిబాబు




**ఏర్పేడు మే 31 (మనసులో మాట) :**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పేడు మండలం పాత వీరాపురంలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, యువ సమాజ నిర్మాణ చారిటబుల్ ట్రస్ట్, స్వీకార టాటా క్యాన్సర్ ఆసుపత్రి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మానవ హక్కులు, సామాజిక అభివృద్ధి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్థాల రవిబాబు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం క్యాన్సర్‌కు ప్రధాన కారణమని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం భవిష్యత్తులో క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే పొగాకు రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని కోరారు. యువ సమాజ నిర్మాణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ గానుగపెంట రమేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. బీడీలు, సిగరెట్లు, గుట్కా, హాన్స్ వంటి పొగాకు ఉత్పత్తులు నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులకు దారితీస్తాయని హెచ్చరించారు.టాటా క్యాన్సర్ ఆసుపత్రి మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం "పొగాకు వద్దు - జీవితం ముద్దు", "గుట్కా తింటే గుటుక్కుమంటావ్" వంటి నినాదాలతో గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వాలంటీర్లు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## గంగమ్మ తల్లి తిరుణాలలో ప్రత్యేక పూజలు..
## అన్నదానం ప్రారంభించిన సుగవాసి ప్రసాద్‌బాబు





**రాయచోటి, మనసులో మాట మే 31:**

రాయచోటి పట్టణానికి సమీపంలోని గాలివీడు రోడ్డులో మాండవ్య నది తీరాన వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైన తిరుణాల మహోత్సవాల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ ఆశీర్వాదాలు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు గారి చొరవతో నిర్మించబడిన ఈ దేవాలయం నేడు భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడడంలో ఇలాంటి మహోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# చమర్తి జగన్‌మోహన్‌రాజు చేతుల మీదుగా సీసీ రోడ్ల ప్రారంభం

- 19 లక్షల వ్యయంతో సి.సి రోడ్ల నిర్మాణం - చమర్తి జగన్ మోహన్ రాజు .

**వీరబల్లె మనసులో మాట మే 31 :**





ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణ మరియు పరిసర గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం వీరబల్లె మండలం నందు చమర్తివాండ్ల పల్లె ,అచ్చిరాజు గారి పల్లె పర్యటిస్తూ 19 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సి.సి రోడ్లను ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి పల్లెకు నాణ్యమైన రహదారులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చమర్తి జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఆదివారం వీరబల్లె మండలం నందు పర్యటిస్తూ గుర్రప్పగారి పల్లె,కొత్తవడ్డీ పల్లె గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్స్ ను జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాల్లో త్రాగునీరు అత్యంత ముఖ్యమని,జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతున్నప్పటికీ,కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి కొరత ఉందని గుర్తించి ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భానుగోపాలరాజు,సొసైటీ చైర్మన్ అమరేశ్వర రాజు,మాజీ మండల అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,గుర్రప్ప గారి పల్లి గ్రామ అధ్యక్షులు వీరామృత నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ చలపతి,కో కన్వీనర్ రమేష్, మాజీ సర్పంచ్ నాగార్జున చారి,సుబ్బరామరాజు,సాకి రాజు సుధాకర్ రాజు,కొండూరు వాసు దేవరాజు,గంగయ్య,వీర నాగయ్య, రామ కృష్ణంరాజు,నాగప్ప నాయుడు,బాలరాజు,వెంకటరమణ,సురేందర్ రాజు,నాగ సుబ్బయ్య నాయుడు,భాస్కర్ రాజు,సిద్ధి రాజు,దుర్గం ఆంజనేయులు,మల్లికార్జున సుధాకర్,మట్టి గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మయ్య,వంగిమళ్ళ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న మల్లయ్య యాదవ్,సానిపాయ్ రఘునాయుడు,సీతారామిరెడ్డి,తదితర పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే విజయావకాశాలు

- -ప్రొఫెసర్ సత్యనారాయణ

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:**




సాంకేతికంగా వస్తున్న మార్పులను అందపుచ్చుకున్న వారే భవిష్యత్తులో రాణించగలరని ప్రొఫెసర్ సత్యనారాయణ సూచించారు. జన విజ్ఞాన వేదిక, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా పది, ఇంటర్ విద్యార్థులకు వివిధ కోర్సులు, కాలేజీలు, ఉద్యోగ అవకాశాలు, చక్కని భవిష్యత్తు గురించి అవగాహన కల్పించేందుకు ఎడ్యుకేషనల్ గైడెన్స్ సదస్సును తిరుపతిలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వియూ ఇంజనీరింగ్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ ఆర్వీఎస్ సత్యనారాయణ, ఐఐటీ నుండి డాక్టర్ జగదీష్, ఐసర్ నుండి వంశీ, అగస్త్య కెరియర్ కన్సల్టెన్సీ వ్యవస్థాపకులు రాధ కృష్ణ వర్మ సదస్సుకు హాజరై విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు గల సహజమైన ప్రతిభ, వారి ఆసక్తి ఆధారంగానే కోర్సు ఎన్నుకోవాలని తెలియచేశారు. విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకుని, పట్టుదలతో కృషి చేసినప్పుడే రాణించగలరన్నారు. ఐసర్ ప్రతినిధి వంశీ మాట్లాడుతూ ఇంటర్లో వివిధ కోర్సులు చదువు తున్న విదార్థులకు వారికి గల హయ్యర్ స్టడీస్, ఉద్యోగ అవకాశాలను గురించి వివరించారు. ఐఐటీ ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు వారు నిర్ణయించుకున్న గమ్యము చేరడానికి, వారు చేయవలసిన కోర్సులు గురించి వివరించారు. రాధాకృష్ణ వర్మ మాట్లాడుతూ సిఏ, సిఎంఏ, సిఎస్, ఎంబీఏ, ఎల్ఎల్బి, సోసియల్ సైన్స్, హ్యూమానిటీస్ కోర్సుల గురించి, వాటికి గల ఉద్యోగ అవకాశాల గురించి తెలియ చేశారు. ఈ కార్యక్రమములో వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నాగార్జున, జెవివి జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప ,తిరుపతి బాలోత్సవము గౌరవ అధ్యక్షులు దామోదరం ,జెవివి నాయకులు బిర్లా నాయుడు, రఫీ, సుభాషిణి, కుప్పస్వామి, రమణ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA


# జనసేన పార్టీ సిద్ధాంతా ల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి

**నాయుడుపేట ( మనసులో మాట ) మే 31:**

జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం ప్రతి కార్యకర్త పని చేస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ ఊయ్యల ప్రవీణ్ అన్నారు.ఓజిలి మండలం భట్లకనుపూరు గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత పంచాయితీ ఎన్నికల్లో వైసీపీ నాయకులు నామినేషన్లు వేయనివ్వకుండా, కిడ్నాప్‌లు చేసి, బెదిరింపులకు పాల్పడిన కష్టకాలంలోనూ,వెనక్కి తగ్గకుండా నిలబడిన గోపి లాంటి జనసైనికుల ధైర్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అధికారం లేకపోయినా, తన స్వంత కష్టార్జితం 30 కోట్ల రూపాయలను ప్రజల కోసం వెచ్చించి, చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేసిన ఏకైక నిస్వార్థ నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని కొనియాడారు. 150 మందితో మొదలైన పార్టీ నేడు 25 లక్షల సభ్యులతో మహాశక్తిగా సత్తా చాటిందన్నారు. చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకత్వంలో, పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో, స్థానిక ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ గారి కృషితో తాగునీరు,డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతను ఉత్సాహంగా ముందుకు తీసుకువచ్చి, వారిని ప్రోత్సహించి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ఎర్రమాకా గోపి, మల్లాం విజయ్, తోప్పని బాబు, శంకు సురేష్,గురునాధం, బాలు శెట్టి, తాళ్ల రెడ్డిశ్రీనివాస్, ప్రేమ్,కుంపటి శ్రీను,జ్యోతిష్, సందీప్,సురేష్ రెడ్డి, కొణిదెల హరికృష్ణ, కందలా సునీల్, పేరెంజెట్టి నవీన్, తురక అంకయ్య,కొణిదెల ఆది నారాయణ, సినయ్య,కాకాణి మురళి, కోడిపిల్ల మారయ్య, మనోజ్, శ్రీనాధ్,ఉదయ్,నీలం ధనుష్, సుదీర్, సురేంద్ర, ప్రభు, కుమార్,పవన్, సూర్య, నాగరాజు, సాయి, నరేష్, వీర మహిళలు రోహిణి, హేమలత, గ్రామ పెద్దలకు, జనసైనికులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సైనిక్ మరియు నవోదయ ప్రవేశ పరీక్ష కోచింగ్‌లో అగ్రగామి విశ్వం విద్యా సంస్థలు



- **విశ్వం సైనిక్ & నవోదయ – 2026 బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:**

తిరుపతి నగరంలోని వరదరాజ నగర్‌లో ఉన్న విశ్వం టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో విశ్వం సైనిక్ మరియు నవోదయ ప్రవేశ పరీక్షల 2026 బ్రోచర్‌ను ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, అప్పుస్మా నాయకులు రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, 2026 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో 300 మార్కులకు గాను 285 మార్కులు సాధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ ర్యాంకు సాధించడంతో పాటు 57 సైనిక్ స్కూల్ సీట్లు, అలాగే 2026 నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో 61 సీట్లు సాధించడం విశ్వం విద్యా సంస్థల అత్యుత్తమ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.గత 3 దశాబ్దాలుగా సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, నవోదయ విద్యాలయాల వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అగ్ర ర్యాంకులు సాధిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశ్వం విద్యా సంస్థలు విశేష కృషి చేస్తున్నాయని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా డా. ఎన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలలో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో 49 రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడంతో పాటు మొత్తం 1024 సీట్లు సాధించడం కోచింగ్ రంగంలో ఒక అరుదైన రికార్డుగా నిలిచిందన్నారు.అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, శాస్త్రీయ బోధనా విధానాలు, క్రమబద్ధమైన శిక్షణా కార్యక్రమాలు మరియు సమగ్ర కోచింగ్ వ్యవస్థ ద్వారానే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు.సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయాలు మరియు రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షలకు సంబంధించి మరింత సమాచారం కోసం 86888 88802, 93999 76999 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# గూడూరులో ఈనెల 3 న శ్రీ చంద్రశేఖర విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్

**గూడూరు ( మనసులో మాట ) మే 31:**

కంచి కామకోటి పీఠం జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారి మార్గదర్శనంలో ఆధునిక విద్యతోపాటు యువతకు క్రమశిక్షణ, విచక్షణ, విలువలతో కూడిన విద్యను అందించాలనే సత్సంకల్పంతో స్థాపించబడి,నిర్వహింపబడుతున్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహా విద్యాలయం డీమ్డ్ యూనివర్సిటీ (కంచి శంకర యూనివర్సిటీ)లో 2627 వసంవత్సరానికి సంబంధించి ప్రవేశానికి గాను గూడూరులో జూన్ 3 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు స్థానిక బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్లో (VSR స్కూల్ పక్కన, వెంకటగిరిరోడ్డు)నందు స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా డిగ్రీ, ఇంజనీరింగ్,హెల్త్ సైన్సెస్,B.Ed, లా( మహిళలకు),ఆయుర్వేదం, సంస్కృతం కోర్సుల్లో, అలాగే డిగ్రీ పూర్తి చేసిన వారికి పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, డీన్లు, ప్రొఫెసర్లు స్వయంగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేయనున్నారు. మెరిట్ స్కాలర్షిప్ విధానంలో ప్రవేశాలు. శాకాహార భోజనం, జిమ్, ఆధునిక క్రీడాస్థలం, చక్కని వసతి సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్లేస్మెంట్లు కలవు. అర్హత మరియు ఆసక్తి కలిగినవారికి తక్షణమే స్పాట్ కౌన్సెలింగ్ కూడా కల్పించబడుతుంది. సదరు సమావేశానికి హాజరుకాలేని వారు కంచి యూనివర్సిటీ వెబ్ సైట్ **www.kanchiuniv.ac.in** ను సందర్శించగలరు. పట్టణం,పరిసర గ్రామాల విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గూడూరుపట్టణ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఆనిమెళ్ళ శివకుమార్ తెలిపారు. మరిన్ని వివరాల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు **9629032323, 9629001144, 7305974770**

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో వరి పంట నష్టం.. రైతు ఆవేదన



**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 31 (మనసులో మాట):**

తొట్టంబేడు మండలం శేషమ నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన రైతు హరి నాయుడు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తన వరి పంట దెబ్బ తిన్నందుకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను 12 ఎకరాల్లో వరి సాగు చేసానని, తన పొలంలో నూతన 11 కేవీ త్రీఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు చేపట్టిన సమయంలో సుమారు 5 గుంటల వరి పంట పూర్తిగా నాశనమైందని దీని కన్నా రైతును చంపేయడం మేలు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. విద్యుత్ వైర్లు లాగుతున్న సమయంలో అధికారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వ్యవహరించడంతో పంట పొలంలోకి వెళ్లిన సిబ్బంది వరి పైరును తొక్కివేయడంతో పంట దెబ్బతిన్నట్లు రైతు వాపోయారు. ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ నష్టం మరింత భారంగా మారిందని తెలిపారు. సంబంధిత అధికారులు తన పొలాన్ని పరిశీలించి తగిన పరిహారం అందించాలని హరినాయుడు కోరారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా పనులు నిర్వహించాల్సిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని గ్రామస్తులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతుకు వెంటనే పరిహారం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియలో బి.ఎల్.ఏల పాత్రే కీలకం..

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తోందన్నారు.తెలుగుదేశం పార్టీ ఇటీవల నిర్వహించిన మహానాడులో వైఎస్ జగన్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారే కానీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. రెండేళ్ల పాలన లో వారు చెప్పుకునేదానికి ఏ సంక్షేమ, అభివృద్ధి పథకం లేవన్నారు. ఒక్క కొత్త పెన్షన్ కానీ, ఒక్క కొత్త ఇల్లు కానీ మంజూరు చేయలేదన్నారు.జిల్లా కేంద్రముగా ఉన్న రాయచోటిని తీసేసి, ఈ ప్రాంత ప్రజల కలలను చిదిమివేశారని ఆయన ధ్వజమెత్తారు.త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొందామని ఆయన పిలుపునిచ్చారు. అందరమూ ఒక తాటిపైన నిలబడి, పార్టీ శ్రేణులు ఏకమవుదామన్నారు. నియోజక వర్గ పరిధిలోని వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులకు ఏ కష్టం వచ్చినా తోడుగా, అండగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి భరోసా నిచ్చారు. గత జగన్ ప్రభుత్వ పాలన ను, ఇప్పటి కూటమి ప్రభుత్వ పాలన ను బేరీజు వేసుకుని ప్రజలకు వివరించాలన్నారు.ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులలో మన వారికి అన్యాయం జరిగేటట్లు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో పాటు పార్టీ లీగల్ టీం దృష్టికి తీసుకువెల్తామన్నారు. వైఎస్ఆర్ సిపి మద్దతు దారుల ఓట్లును పోగొట్టుకోకుండా చూడాలి...వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి అర్హులైన వైఎస్ఆర్ సిపి మద్దతు దారుల ఓట్లును పోగొట్టుకోకుండా చూడాలని వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.SIR జరిగిన రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశ్ లో 2.89 కోట్లు,మధ్యప్రదేశ్ 34 లక్షలు,గుజరాత్ 68 లక్షలు ,తమిళనాడు 74 లక్షలు,పశ్చిమ బెంగాల్ 91 లక్షలు ఓట్లు తొలగించబడ్డాయన్నారు. దీన్ని బట్టి మనం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బి ఎల్ ఏ లు సైనికుల్లా పనిచేయాలి: వైఎస్ఆర్ సిపి పార్లమెంటరీ పరిశీలకులు సురేష్ బాబు వైఎస్ఆర్ సిపి బి ఎల్ ఏ లు సైనికుల్లా పనిచేయాలని వైఎస్ఆర్ సిపి పార్లమెంటరీ పరిశీలకులు సురేష్ బాబు అన్నారు.పార్టీ అనుబంధ సంఘాలతో బి ఎల్ ఏ లు సమన్వయం చేసుకుని పార్టీ మద్దతు దారుల ఓట్లను పోగొట్టుకోకుండా కృషి చేయాలన్నారు. ప్రతి బి ఎల్ ఏ 2025 ఓటరు జాబితా గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి...





**స్క్రీన్ పై వివరించిన ఎం ఎల్ సి కల్పలత రెడ్డి**

SSR స్పెషల్ సమ్మరీ రివిజన్,SIR స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ల గురించి విపులంగా వివరించారు.SIR లో రెండు పేజ్ లు ప్రీ ఎన్యూమరేషన్,ఎన్యూమ రేషన్ లు ఉంటాయన్నారు.ప్రీ ఎన్యూమరేషన్ లో BLO 2025 ఓటరు జాబితా ను 2002 ఓటరు జాబితా తో మ్యాపింగ్ (అనుసంధానం) చేస్తారన్నారు.ఎన్యూమరేషన్ లో 2002 జాబితాతో మ్యాపింగ్ అయిన వారికి పారం వివరాలతో pre filledగా వస్తుందని, వారు కేవలం ఫోటో అంటించి సంతకం చేసి బి ఎల్ ఓ కు ఇవ్వాలన్నారు.మ్యాపింగ్ కాని వారికి వారు ఎన్యూమరేషన్ పారం లో వివరాలు నింపి,బంధుత్వ ఆధారాలు మరియు అవసరమైన పత్రాలు సమర్పించాలన్నారు.మ్యాపింగ్ నిరూపించుకోలేని వారు ప్రభుత్వం నిర్దేశించిన 13 పత్రాలలో ఏవైనా రెండింటిని సమర్పించాలన్నారు.బి ఎల్ ఏ మరియు స్థానిక నాయకులు ప్రతి ఇంటినీ సందర్శించి, ఓటర్లందదినీ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో పాటు గుర్తింపు కార్డు ను రెడీ గా పెట్టుకోమని చెప్పాలని సూచించారు.ఓటరు అందుబాటులో లేకపోయినా కుటుంభ సభ్యులు లేదా బి ఎల్ ఏ ఆధారాలు సేకరించి పారం నింపాలన్నారు.బి ఎల్ ఏ రోజుకు 50 ఎన్యూమ రేషన్ పారాలు సమర్పించవచ్చునన్నారు.

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియకు సంబంధించి BLAలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి గారు అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ సిపి స్టేట్ లీగల్ సెల్ కో ఆర్డినేటర్ జల్లా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల నమోదు, చేర్పులు,మార్పుల అంశంపై పార్టీ తరపున లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ పరిశీలకులు ఎల్లారెడ్డి,అఖిల భారత పంచాయతీ పరిషత్ జనరల్ సెక్రటరీ చిదంబర్ రెడ్డి,అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి పార్టీ అనుబంధ విభాగాల ఇంచార్జి రావుల నరసింహారెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తళ్ళెం భరత్ కుమార్ రెడ్డి,డా హుసేన్ సాహెబ్, జనతా బషీర్ తదితరులు ప్రసంగించారు. వైఎస్ఆర్ సిపి పట్టణ కన్వీనర్ నవాజ్,మండల కన్వీనర్లు గడికోట జనార్దన్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి ,పోలు సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శులు షబ్బీర్, జాఫర్ అలీ ఖాన్, వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట కార్యదర్శి గొర్ల ఉపేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు గొర్ల రమేష్ రెడ్డి, వడ్డీ వెంకట రమణా రెడ్డి, పడమటి కోన బాబు రెడ్డి,తిమ్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, చుక్కా అంజనప్ప,జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ కె ఖాదర్ బాష, ఉమాపతి రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి సమర సింహా రెడ్డి, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, బాబు వైఎస్ఆర్ సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య శ్రీ చెంగాళమ్మ ఆలయంలో చండీయాగం



**సూళ్లూరుపేట మే 31 (మనసులో మాట):**



సూళ్లూరుపేట శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు పౌర్ణమి సందర్భంగా చండియాగం అత్యంత వైభముగా సహాయ కమిషనరు & కార్యనిర్వాహణాధికారి బి. ప్రసన్న లక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీ డి.సుబ్రమణ్యం ,అరుణ, యమ్ చంద్ర శేఖర్ అనిత, నెల్లూరు వారు వ్యవహరించారు.

## ఘనంగా వెంకటరత్నం 71 వ జయంతి వేడుకలు



**పలమనేరు మే 31( మనసులో మాట) :.**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి వెంకటరత్నం 71 వ జయంతి వేడుకలు కొలమాసనపల్లి ఏ వి ఆర్ కాంప్లెక్స్ ఎదురుగా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 40 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీకి సేవలందించి, ఓటమి ఎరుగని నాయకుడిగా ఆయన ప్రసిద్ధి చెందారు. ఆరు నెలల క్రితం ఆయన మృతి చెందడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయన 71 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు మంజులమ్మ, పలమనేరు రూరల్ మండల అధ్యక్షులు నాగరాజ రెడ్డి, మండల కార్యదర్శి గణేష్, మాజీ సర్పంచ్ సెల్వరాజ్, మైనారిటీ అధ్యక్షులు షరీఫ్, రామ్మూర్తి నాయుడు, గిరి, నరేష్ రెడ్డి, వినోద్, వెంకటేష్, సునీల్, దయ, దేవేంద్ర, మురళి, రాజా రత్నం, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# కాలుష్యంపై పోరాటం చేద్దాం





**ముత్తుకూరు మే 31( మనసులో మాట):** పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం నుండి స్థానిక గ్రామాల ప్రజల ను కాపాడుకోవడానికి కలసకట్టుగా పోరాడుదాం అని స్వచ్ఛంద సేవా సంస్థలు ఆదివారం స్థానిక షాదీ మంజరిలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలతోనూ స్వచ్ఛంద సేవా సంస్థలతోనూ రాజకీయ నాయకులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరిశ్రమలు ప్రాజెక్టులు ఏర్పాటు అయ్యే సమయంలో ఇక్కడ ఏర్పాటు చేసే ప్రతి ప్రాజెక్టుకు లోను అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటం వల్ల కాలుష్యం అనేది ఉండదని నాడు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో చెప్పడం జరిగిందన్నారు. అయితే నాడు అధికారులు, నాయకులు సభలు ఈ ప్రాంత ప్రజలకు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని చెప్పి మభ్యపెట్టి ఈ ప్రాంతంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు థర్మల్ పవర్ ప్రాజెక్టులు, కృష్ణపట్నం పోర్టు, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీల నుండి వెలువడే కాలుష్యం వల్ల ఈ ప్రాంతంలో ఇప్పటికే క్యాన్సర్ రోగులు పెరిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు లోని క్యాన్సర్ హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్స్ అధికంగా ఈ ప్రాంతం వారే కావడం విశేషం అన్నారు. కాలుష్య నియంత్రణ మండలికి పలుమార్లు ఈ సమస్యను తెలియజేసిన తూతూ మంత్రంగా పరిశీలించి వెళుతున్నారు తప్ప సమస్య ఏళ్ల తరబడి పరిష్కారం కావడం లేదన్నారు. అందువల్ల పరిశ్రమలు ప్రాజెక్టుల పరిధిలోని గ్రామాల ప్రజలందరూ ఒకటై న్యాయపోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలందరూ గ్రామాల వారీగా కలిసి ఐక్యంగా ఉండి అధికారులకు నాయకులకు తాము పడుతున్న బాధలను తెలియజేయాల్సిన అవసరం ఉందని అందుకనే దశల వారిగా ఈ కాలుష్య నివారణకు పోరాటం చేద్దామని వక్తలు తెలిపారు. అలాగే ప్రతి ఆదివారం పరిశ్రమల ప్రభావిత గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలో ఈ సమావేశాలు నిర్వహించి స్థానికంగా గ్రామాల ప్రజల మద్దతును కూడ కొట్టుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిఖరం నరహరి, ప్రజా చైతన్య వేదిక సొసైటీ బాధితులు శ్రీనివాసులు యాదవ్, నేలటూరు నాయకులు యానాటి శ్రీనివాసులు రెడ్డి, వైసిపి ఎంపీటీసీ సభ్యులు నవీన్ భాష, వెంకటేశ్వర్లు, ప్రజా హక్కుల పోరాట కమిటీ నాయకులు పచ్చ మధు, సిపిఎం నేలటూరు నాయకులు పెదకాల సీనయ్య, స్థానిక నాయకులు దర్మకుంట సంజీవరావు, బూదూరు కృష్ణమోహన్, పైనాపురం మల్లికార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలకడలో అనుమానాస్పద మృతి.. హత్యేనంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

**మనసులో మాట కలకడ :** అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని బాటవారిపల్లి గ్రామానికి చెందిన బాబు నాయక్ (48) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామ సమీపంలోని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి వద్ద ఆయన మృతదేహం లభ్యమవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఇది సహజ మరణం కాదని, హత్య జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాబు నాయక్ రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.బంధువులు, పరిచయస్తుల వద్ద వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం గ్రామ సమీపంలోని రోడ్డుపై బాబు నాయక్ మృతదేహం కనిపించడంతో విషాదం నెలకొంది.మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని బాబు నాయక్ మృతి వెనుక అనుమానాస్పద పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి ఆందోళన నిర్వహించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న కే.వి.పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ బి.వి. వెంకట శివకుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, మృతికి గల కారణాలను వెలికితీస్తామని హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో కుటుంబ సభ్యులు ఆందోళనను విరమించారు.అనంతరం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.బాబు నాయక్ మృతి సహజమా, ప్రమాదవశాత్తా లేదా ఇతర కారణాల వల్ల జరిగిందా అనే అంశాలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ ఘటనతో బాటవారిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా, బాబు నాయక్ మృతిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వ్యాపార సంస్థల పరిరక్షణ మన లక్ష్యం..



- వివిధ రంగాల అధ్యక్షులు వెల్లడి...
- ది ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్.

**ధర్మవరం మే 31 (మనసులో మాట):** వ్యాపార సంస్థల పరిరక్షణ మన లక్ష్యము అని వివిధ రంగాల అధ్యక్షులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో అన్ని రంగాలకు సంబంధించిన సుమారు 17 సంఘాల ప్రెసిడెంట్లు వ్యాపారస్తుల సమావేశంను స్థానిక ఎన్జీవో హోం లో ది ఆల్ ట్రేడర్ అసోసియేషన్ వ్యాపారస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.. స్థానిక వ్యాపార సంస్థలు మార్వాడీలు , షాపింగ్ మాల్స్, ఆన్లైన్ బిజినెస్ మొదలగు వారి వల్ల చాలా సమస్యలు ఎదుర్కొన్నట్లు సమావేశంలో చర్చించారు. భవిష్యత్తులో వ్యాపార రంగం లో ఉన్న సమస్యల పరిష్కార మార్గం కొరకు వ్యాపారస్తుందలు కలిసి " ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్" నుపట్టణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 5 లక్షల జనాభా పైన ఉన్న పట్టణాలలో మాత్రమే కార్పొరేట్ సంస్థల కు ప్రభుత్వ వారు అనుమతి ఇవ్వవలసిందిగా సమావేశంలో తీర్మానించినారు. అదేవిధంగా స్థానిక వ్యాపార పరిరక్షణలో భాగంగా కమర్షియల్ బిల్డింగ్ యజమానులు ఇతర ప్రాంతాల వారికి భవనాలు అద్దెకి ఇవ్వకుండా లోకల్ గా ఉన్న వ్యక్తులు కు భవనాల అద్దెకి ఇవ్వాల్సిందిగా వారు తెలిపారు.

# పవిత్ర గోదావరి పవన్ కళ్యాణ్ లక్ష్యం -ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:** గోదావరి నదిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పంచాయితీలు, పరిశ్రమలు, ఆక్వా రంగం నుంచి వచ్చే వ్యర్థాలు గోదావరిలో కలవకుండా చర్యలు తీసుకునేందుకు వంద కోట్లు కేటాయించారని ఆయన చెప్పారు. తన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మీడియాతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్టాడారు. గోదావరి పుష్కరాలు 2027 జూన్ లో జరగనున్నాయాని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అయితే గోదావరి పరివాహక ప్రాంతాల్లోని 262 పంచాయితీల మురుగునీరు నది కలవకుండా చూడటమే కాకుండా మున్సిపాల్టీల వ్యర్థాలు, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలను గోదావరిలో కలిపే ప్రాంతాలను పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికారులు గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. ఆర్టీజిఎస్ తరహాలో కంట్రోల్ రూమ్స్ పని చేసేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. స్వచ్ఛ గోదావరి పవిత్ర పురష్కరాలు పేరిట పవన్ కళ్యాణ్ తీసుకుంటన్న చర్యలు ఫలిస్తాయన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన గోదావరి ప్రక్షాళనకు పూర్తి మద్దతు పలుకుతున్నారని ఆయన చెప్పారు. ఈ మీడియా సమవేశంలో జనసేన నాయకులు రాజారెడ్డి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, ప్రభాకర్ రెడ్డి, జీవకోన సుధా, మణి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# 18 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి మనసులో మాట మే 31 :** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 18 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వేకోడూరు,సుండుపల్లె,వీరబల్లి,యర్రావారిపాలెం ,కేవీపల్లి,కలకడ,కలికిరి,పీలేరు,గుర్రంకొండ, పెద్దమండెం,ఎన్.పి.కుంట,చక్రాయపేట, కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 18 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత,ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,న్యాయవాది గాలివీటి పవనిశ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆత్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావం తో కార్యక్రమాలను మరింతగా విస్తృతం చేయాలి..



- **మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి.**

**ధర్మవరం మే 31 (మనసులో మాట):** సేవా భావంతో మరిన్ని కార్యక్రమాలను మానవతా సంస్థ ద్వారా విస్తృతం చేయాలని సంస్థ చైర్మన్ నారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా లయోలా పాఠశాల ఆవరణంలో మానవతా సంస్థ నెలవారి సమావేశం తల్లం నారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావంతో మానవతా సంస్థకు సహాయ సహకారాలను అందిస్తూ పాలు పంచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది, సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందచేస్తున్న గుంటెప్పనుసత్కరించడం జరిగిందన్నారు. ఈసమావేశంలో అధ్యక్షులు జగ్గా వేణు గోపాల్, లయోలా విద్యా సంస్థ అధినేత శంకరనాయుడు, హెడ్ మాస్టర్ రాంప్రసాద్ , కళాజ్యోతి కార్యదర్శి రామకృష్ణ, సంస్థ సలహాదారు మనోహర్ గుప్తా, చిన్న తంబి చిన్నప్ప, 33 మంది సభ్యులు పాల్గొన్నారు.

# బట్ల కనుపూరులో జనసేన జెండా ఆవిష్కరణ



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 31:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మన ప్రియతమ జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రతి గడపకూ చేర్చే లక్ష్యంతో ఓజిలి మండలం బట్ల కనుపూరు గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిద్ధిలింగం మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ గత పంచాయితీ ఎన్నికల్లో వైసీపీ నాయకులు నామినేషన్లు వేయనివ్వకుండా,కిడ్నాప్‌లు చేసి,బెదిరింపులకు పాల్పడిన కష్టకాలంలోనూ... వెనక్కి తగ్గకుండా నిలబడిన 'గోపి' లాంటి జనసైనికుల ధైర్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అధికారం లేకపోయినా తన స్వంత కష్టార్జితం 30 కోట్ల రూపాయలను ప్రజల కోసం వెచ్చించి,చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేసిన ఏకైక నిస్వార్థ నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. 150 మందితో మొదలైన పార్టీ నేడు 25 లక్షల సభ్యులతో మహాశక్తిగా ఎదిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, స్థానిక ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ కృషితో తాగునీరు,డ్రైనేజీ,రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల (పంచాయితీ) ఎన్నికల్లో యువతను ఉత్సాహంగా ముందుకు తీసుకువచ్చి,వారిని ప్రోత్సహించి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ఎర్రమాకా గోపి, మల్లాం విజయ్, తోప్పని బాబు, శంకు సురేష్,గురునాధం,బాలు శెట్టి, తాళ్ల రెడ్డి శ్రీనివాస్, ప్రేమ్,కుంపటి శ్రీను,జ్యోతిష్, సందీప్,సురేష్ రెడ్డి, కొణిదెల హరికృష్ణ, కందలా సునీల్, పేరేంజెట్టి నవీన్, తురక అంకయ్య,కొణిదెల ఆది నారాయణ, సినయ్య,కాకాణి మురళి, కోడిపిల్ల మారయ్య, మనోజ్, శ్రీనాధ్,ఉదయ్,నీలం ధనుష్, సుదీర్, సురేంద్ర, ప్రభు, కుమార్,పవన్, సూర్య, నాగరాజు, సాయి, నరేష్, వీర మహిళలు రోహిణి, హేమలత, గ్రామ పెద్దలకు, జనసైనికులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యాపారస్తుల ఐకమత్యమే మన ఆయుధం..

- **ధర్మవరం స్వర్ణఖర కార్మిక వర్తక సంక్షేమ సంఘం అధ్యక్షులు స్టార్ ఖలీల్ రెహ్మాన్.**



**ధర్మవరం, మే 31 (మనసులో మాట):** వ్యాపారస్తుల ఐక్యమత్యమే ఆయుధంగా ఉన్నప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ధర్మవరం స్వర్ణకార కార్మిక వర్తక సంక్షేమ సంఘం అధ్యక్షులు స్టార్ ఖలీల్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎన్జీవో హోంలో సమావేశాన్ని పట్టణ వ్యాపారస్తులతో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మన ఊరు మన దుకాణం అనే నినాదంతో మనమందరం కలిసికట్టుగా ఉండి మన వ్యాపారాన్ని ఇతర ప్రాంత , రాష్ట్రాల వారి నుంచి కాపాడ కోవలసిన అవసరం చాలా ఉందని వారు తెలిపారు. స్వర్ణకారులు తరతరాలుగా ఈ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని కానీ ప్రస్తుతం పెరుగుతున్న బంగారం ధరలు, ముడి సరుకుల ఖర్చులు, ఉపాధి అవకాశాల కొరత వల్ల అనేక మంది స్వర్ణకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడి పనిచేసినా తగిన ఆదాయం రావడం లేదని ప్రస్తుతం అనేక మంది కార్మికులుఈ వృత్తికి దూరం అవుతున్నారని బాధను వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్వర్ణకారుల సమస్యలను గుర్తించి ప్రత్యేక సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు అందించి ఈ సంప్రదాయ వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు..

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**గంగాధరనెల్లూరు, మే 31 (మనసులో మాట):**
క్రీడలతోని మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కృపా లక్ష్మి అన్నారు. శ్రీరంగరాజపురం మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ చిన్న బాపనపల్లి గ్రామంలో ఆర్గనైజర్ మైకేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటుకు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త కృపా లక్ష్మి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. దేశానికి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్ది వేదిక ఇలాంటి క్రీడ టోర్నమెంటులతో సాధ్యమవుతుందని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని.. ప్రతి ఆట క్రీడా స్ఫూర్తితో ఆహ్వాదించాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలో దాగి ఉన్న క్రీడలను వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించడంలో విఫలమైందన్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో నైపుణ్యంగల క్రీడాకారులు గుర్తించే లక్ష్యంగా రానున్న జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నేటి గ్రామీణ క్రీడాకారులే రేపటి దేశ భవిష్యత్తు క్రీడాకారులు అని అన్నారు. వాలీబాల్ టోర్నమెంటులో గెలుపొందిన చిత్తూరు జట్టుకు 10,000 నగదు, ఎవరన్నారుగా నిలిచిన ఎస్ ఎస్ కొండ జట్టుకు 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది. విజేత, రన్నర్ అవార్డును అందించి దుష్టాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి , మండల అధ్యక్షులు మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సామ్రాజ్, మాజీ సర్పంచులు రఘునాథరెడ్డి, రామనాథరెడ్డి, ఆర్గనైజర్ మైకేల్, నాయకులు చంద్రారెడ్డి, అశోక్ రెడ్డి,సుధాకర్, యుగంధర్ రెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం లయన్స్ క్లబ్ సేవలకు ప్రశంసలు..




- **జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ గోపాలకృష్ణ.**

**ధర్మవరం మే 31 (మనసులో మాట):**
అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ ఎనిమిదవ జిల్లా కన్వెన్షన్ కార్యక్రమంలో ధర్మవరం లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలకు జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ గోపాలకృష్ణ అభినందన ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలను, ఉచిత కంటి శాస్త్ర చికిత్స శిబిరాలు, ప్రభుత్వ సేవా కార్యక్రమాలు, వివిధ భాషా దినోత్సవాలు, జాతీయ క్రీడో దినోత్సవాలు వంటి కార్యక్రమాలు నిర్వహణలో తాడిపత్రి లైన్స్ క్లబ్ వారు పూర్తిగా అభినందించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ధర్మవరంలో మరిన్ని సేవా కార్యక్రమాలలో ముమ్ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శి నాగేంద్ర, జోనల్ చైర్మన్ వేణుగోపాలచార్యులు, వివిధ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కళాకారుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తా...



- **రవాణా మంత్రి సతీమణి శ్రీమతి హరితమ్మ**

**రాయచోటి : మనసులో మాట మే 31 :**
రాయచోటి లోని డైట్ కళాశాలలో ఈరోజు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సినీ గీతాల ఈవెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రవాణా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ పాల్గొన్నారు. రిటైర్డ్ టీచర్ భాస్కర్ రెడ్డి గారు ఏర్పాటుచేసిన సినీ గీతాల ఈవెంట్లో పాల్గొన్న కళాకారులకు మెమొంటోలను బహుకరించారు.ఈ సందర్భంగా ఆకాశవాణి గాయకులు తుమ్మల హరినాథ్ కళాకారుల సమస్యలను మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కళాకారులకు ప్రభుత్వం నుంచి ఐడెంటి కార్డులను అర్హులైన వారికి పెన్షన్లను అందించుటకు సహకరించాలని రాయచోటి పట్టణంలో కళాక్షేత్రం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలంతో పాటు కళాక్షేత్ర నిర్మాణం కోసం కృషి చేయాలని కళాకారుల తరఫున కళాకారుల సమస్యలను మంత్రికి తెలియజేసి సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు. మంత్రి సతీమణి కళాకారులకు ఐడెంటి కార్డులు పెన్షన్లను రాయచోటిలో కళాక్షేత్రం ఏర్పాటుకు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. దీంతో కళాకారులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సతీమణి వారు సన్మానించారు. కళాకారులు ఆలపించిన సినిమా భక్తి గీతాలు విని సంతోషించారు. అన్నమయ్య జిల్లాలో అన్నమయ్య భక్తి గీతాలతో పాటు సినీ గీతాలను ఈవెంట్లను నడిపి కలల పట్ల మక్కువ చూపుతున్న కళాకారులను ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మహదేవ పార్థసారథి స్వామి, నరసింహ శర్మ స్వామి, ఆదిశేఖర్, పద్మావతి, బండి ఈశ్వర్, దండు భాస్కర్, నాగవేణి , స్వేచ్ఛ లక్ష్మి, నందిని, దమయంతి, సుజాత, శ్రీరాములు ,రాజశేఖర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయాలకు ప్రోత్సాహంగా ప్రతిభ పురస్కారాలు



**ధర్మవరం, మే 31 (మనసులో మాట):**
ధర్మవరం పట్టణానికి చెందిన మాదిగ విద్యార్థి మందల ప్రభంజన్ పదో తరగతి పరీక్షల్లో 563 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు అనంతపురంలో ఘన సన్మానం అందుకున్నాడు.బాయ్స్ టౌన్ స్కూల్లో విద్యనభ్యసిస్తున్న ప్రభంజన్ ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం అనంతపురంలో మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించి ప్రతిభ పురస్కారం, జ్ఞాపిక మరియు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. విద్యే సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రధాన ఆయుధమని, కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించిన మందల ప్రభంజన్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని అభినందించారు. మాదిగ విద్యార్థులు విద్యారంగంలో మరింతగా రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రభంజన్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రభంజన్ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సంఘ ప్రతినిధులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# "కూటమిపాలనలో రైతులపై అరాచకం - కాకాణి"

- జామాయిల్ తోటలో అగ్నిప్రమాదం వెనుక విద్రోహ చర్య? ఉన్నట్లు అనుమానం ఉందన్న కాకాణి కాలిపోయిన జామాయిల్ తోటను చూస్తుంటే కడుపు మండిపోతుందని ఆవేదన వ్యక్తం చేసిన కాకాణి
- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని శిక్షించాలని కోరిన కాకాణి
- ప్రజలు, రైతులు జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే సుభిక్షంగా ఉన్నారన్న కాకాణి

**వెంకటాచలం /పొదలకూరు మే 31 (మనసులో మాట):**



కూటమి పాలనలో రైతులపై అరాచకాలు చేస్తున్నారని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి మండి పడ్డారు.పొదలకూరు మండలం, నావూరు గ్రామంలోని రైతులు నరసింహులు, వెంకటేశ్వర్లుకు చెందిన సుమారు 80 ఎకరాల జామాయిల్ తోట అగ్నికి ఆహుతి కావడంతో, దగ్ధమైన జామాయిల్ తోటను ఆదివారం పరిశీలించి, ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి, అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నరసింహులు, వెంకటేశ్వర్లుకు చెందిన సుమారు 80 ఎకరాల జామాయిల్ తోట పూర్తిగా కాలి, బూడిదయిందన్నారు. రైతులు ఎంతో కష్టపడి, పెట్టుబడులు పెట్టి పెంచుకుని,కోతకు సిద్ధంగా ఉన్న జామాయిల్ తోట అగ్నికి ఆహుతి కావడంతో వారు పూర్తిగా నష్టపోయారనీ తెలిపారు. జామాయిల్ తోటలో ఎక్కడా విద్యుత్ లైన్ ట్రిప్ కావడం కానీ, షార్ట్ సర్క్యూట్ జరిగిన దాఖలాలు కానీ లేవని విద్యుత్ శాఖ అధికారులు కూడా ధృవీకరించారన్నారు. ప్రమాదం జరిగిన తీరును రైతులందరి తో కలిసి పరిశీలించి, విశ్లేషిస్తే , ఇది కేవలం ప్రమాదవశాత్తు జరిగినట్లుగా లేదు, ఎవరో ఉద్దేశపూర్వకంగా చేసినట్లుగా అనిపిస్తుందన్నారు.బాధితులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే, పొదలకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని చెప్పామన్నారు. దాదాపు 80 ఎకరాల పొలంలో యూకలిప్టస్ (జామాయిల్) తోట తగలబడి నష్టపోతే, బాధితుడు నరసింహులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి రశీదు (రిసిప్ట్) ఇవ్వడానికి కూడా పొదలకూరు పోలీసులు నిరాకరించడం, కూటమి ప్రభుత్వంలో పోలీసుల దౌర్భాగ్య స్థితికి అద్దం పడుతోందన్నారు. బాధితులు జరిగిన విషయాన్ని నాకు చెప్పడంతో , నేను వెంటనే పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి, జామాయిల్ తోటకు సంబంధించిన ఫోటోలు, ఫిర్యాదు ప్రతిని వారికి పంపడంతో పైనుంచి అధికారుల ఆదేశాలు రావడంతో, ఎట్టకేలకు పొదలకూరు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారనీ తెలిపారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బాధితుడు నరసింహులుపై రాజకీయంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఎవరికైనా కక్ష ఉందా అనే కోణంలో విచారణ జరిపితే ఈ ప్రమాదానికి కారకులను గుర్తించడం పోలీసులకు పెద్ద కష్టమేమీ కాదన్నారు. చంద్రబాబు నాయుడు నిరంతరం చెప్పే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, అనుమానితుల టెలిఫోన్ సిగ్నల్స్ ఆధారంగా వారు ఆ రోజు ఎక్కడెక్కడ తిరిగారు, గూగుల్ మ్యాప్స్ లో వారి లొకేషన్స్ ఏమిటి, ఎవరెవరితో మాట్లాడారనే విషయాలను తెలుసుకొని తద్వారా నిందితులను పట్టుకోవచ్చు అన్నారు . దాదాపు 80 ఎకరాల్లో జరిగిన ఈ అగ్నిప్రమాదం యాదృచ్ఛికంగానో లేదా ప్రమాదవశాత్తో జరిగింది కాదు, తాను ఐదేళ్లు అధికార పార్టీ శాసన సభ్యుడిగా, మంత్రిగా ఉన్నప్పుడు సర్వేపల్లి నియోజకవర్గంలో కానీ, జిల్లాలో కానీ సాగునీటి సమస్య ఉందనే మాటే ఏ రైతు నోట రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితి పూర్తిగా తలకిందులైందన్నారు .నావూరు, నావూరుపల్లి,చెన్నా రెడ్డిపల్లి వంటి గ్రామాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే దుస్థితిని మనం చూస్తున్నామన్నారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో సరిపడా నీరు ఉన్నా , సోమశిల దక్షిణ కాల్వ ద్వారా నీటిని తెచ్చుకునే అవకాశం ఉన్నప్పటికీ కాలువలను శుభ్రం చేసి, సమృద్ధిగా నీరుఅందించలేక విఫలమయ్యారనీ తెలిపారు.అడవుల లా కాలువలు మారిపోతే వాటి మీద దొంగ బిల్లులు చేసి భోం చేయడం తప్ప, రైతుల గురించి గానీ, రైతుల సంక్షేమం గురించి గానీ, కూటమి నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు . రాజకీయంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు ఉంటే నేరుగా ఎదుర్కోవాలే తప్ప, ఇలా దొంగతనంగా వచ్చి రైతుల ఆస్తులను తగలబెట్టి నష్టపరచడం పిరికిపంద చర్య! ఇలాంటి పనుల ద్వారా ఏదో సాధించామనుకుంటే అంతకన్నా పనికిమాలిన పని మరొకటి ఉండదన్నారు .ఒకవేళ పోలీసులు ఇప్పుడు సరిగ్గా విచారణ జరపకుండా కేసును క్లోజ్ చేయడానికి ప్రయత్నిస్తే, భవిష్యత్తులో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఎఫ్ఐఆర్ (FIR)ను మళ్లీ రీఓపెన్ చేయించి విచారణ జరిపిస్తఅని తెలిపారు .ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేదా దీని వెనుక ఏదైనా కుట్ర కోణం ఉందా అనేది తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు . ఇది కచ్చితంగా కుట్ర కోణంతో చేసిన పనిలా వారు భావిస్తున్నారు ,అందుకే వారు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు . సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఇలాంటి అరాచక, దుర్మార్గమైన ఘటనలు ఇప్పుడు కొత్తగా జరుగుతుండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. పోలీస్ యంత్రాంగం ఇటువంటి చర్యలకు పాల్పడిన అనుమానితులను అదుపులో తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి,విచారించి, చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు . ఈ ప్రమాదం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా తగిన నష్టపరిహారం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ని కోరుతామని తెలిపారు .గ్రామంలో సర్పంచ్ స్థాయిలో ఉన్న వ్యక్తులు, వాళ్లతోట ప్రత్యేకంగా తగలబెట్టడం వెనుక అనేక రకాల అనుమానాలు ఉన్నాయన్నారు . ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,తాగడానికి నీరు కూడా లేక గొంతు ఎండిపోతున్న పరిస్థితులను సోషల్ మీడియా వేదికగా చూస్తున్నామన్నారు. ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వం, కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే.. సందులో చెట్టు వైద్యానికి పనికిరాదన్నట్లు..ఇప్పుడు ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతూ అనుభవిస్తున్నారను తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న అరాచక పాలన పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి , రైతులకు నిజమైన అండ లభించాయని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారనీ తెలిపారు. మళ్లీ జగన్ మోహన్ రెడ్డి గారే ముఖ్యమంత్రి కావాలని, వైస్సార్ సీపీ ప్రభుత్వం తిరిగి రావాలని ప్రజలు , ఆకాంక్షిస్తున్నారన్నారు. బాధితులైన నరసింహులు, వెంకటేశ్వర్లు ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లింది , ఈ విషయంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి, న్యాయం జరిగే వరకు వైస్సార్ సీపీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన వాల్మీకి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ వేడుకలు..

- వాల్మీకి ఉద్యోగుల సంఘం.

**ధర్మవరం మే 31 (మనసులో మాట):**






పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల శ్రీ శిరిడి సాయి కళ్యాణ మండపంలో శ్రీ సత్య సాయి వాల్మీకి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా వాల్మీకి ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అంబికా లక్ష్మీనారాయణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పొగాకు రామచంద్ర, పడమద్దల రంగయ్య, వాల్మీకి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి రామకృష్ణ, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఈశ్వరయ్య, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు, ఆర్గనైజర్ శివయ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ కేవలం వాల్మీకి విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, వారి అభివృద్ధి మా లక్ష్యము అని వారు తెలిపారు. మనిషి జీవితంలో ఎదగడానికి మూఢనమ్మకాలు రూపుమాపడానికి లక్ష్యసాధనకు చదువు ఒకటే ప్రధాన ఆయుధమని, అందుకే ఆ దారిలో అందరూ విద్యార్థులు పయనించాలని వారు పిలుపునిచ్చారు. వాల్మీకి కులస్తుల యొక్క ముఖ్య లక్ష్యం ప్రతి ఒక్కరూ జీవితంలో ఎదగాలన్నదే మా ఆశయము అని తెలిపారు. ఈ విద్యార్థులను వాల్మీకి కులస్తులు ఆశీర్వదించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ నరేంద్ర, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు బి.కె ముత్యాలప్ప, ఇంజనీర్ జగదీష్ ,నాగప్ప, నాగరాజు, శివయ్య పోతులయ్య వెంకటేశు సూర్యనారాయణ చెన్నుడు సంజీవప్ప లింగరాజు తదితరులు పాల్గొన్నారు.